# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 159 | శుక్రవారం 06 -06 -2025 | పేజీలు : 12 | వెల - 3




# టీడీఆర్ ట్విస్ట్

బాండ్ విలువ తగ్గించిన ప్రభుత్వం

అక్రమార్కులకు ఝలక్

గజం ధర రూ.20 వేల నుంచి రూ. 1100కు తగ్గింపు

నిబంధనల మేరకు నాలుగు రెట్ల విలువతో రూ.4400 బాండ్‌ల జారీ

గతంలో బాండ్‌ల విలువ రూ.800 కోట్లు

సవరణతో ప్రస్తుత విలువ రూ.43 కోట్లు

ఆన్‌లైన్‌లో బదిలీ చేసిన మునిసిపాలిటీ

2లో





# ఇదేం తీరు?

పనులు మొదలుపెట్టని సంస్థల భూ కేటాయింపుల పునరుద్ధరణ

పనులు మొదలుపెట్టిన వారికి సమయం ఇవ్వకుండా నిర్లక్ష్యం

వైసీపీ హయాంలో నానా ఇబ్బందులు పడిన పారిశ్రామికవేత్తలు

పరిహారం ఇవ్వలేదని నాడు దారులు కూడా మూసేసిన రైతులు

ప్రభుత్వం మారడంతో తాజాగా పనుల ప్రారంభించిన సంస్థలు

ఈవోటీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న ఏపీఐఐసీ

కిందటి వైసీపీ ప్రభుత్వ హయాంలో మల్లవల్లి భూముల వ్యవహారాలు వివాదాస్పదమయ్యాయి. టీడీపీ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం కావటంతో మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్కులో భూ సంబంధిత సమస్యలను నాటి వైసీపీ ప్రభుత్వం పరిష్కరించలేదు. దీంతో తమకు పరిహారం అందలేదన్న పేరుతో రైతులు పనులను జరగనీయలేదు. ఫలితంగా అప్పటికే పనులు మొదలుపెట్టిన పారిశ్రామికవేత్తలు నానా ఇబ్బందులు పడ్డారు. పారిశ్రామికవాడలోకి వెళ్లే దారులను సైతం రైతులు మూసేశారు. పలు రోడ్లకు గండ్లు కొట్టారు. రైతులు చేసిన ప్రయత్నాలను అప్పట్లో పలువురు పారిశ్రామికవేత్తలు అడ్డుకున్నారు. ఇది మంచి పద్ధతి కాదంటూ అడ్డుగోడలను తొలగించి పనులు చేపట్టే ప్రయత్నం చేశారు. దీంతో పలువురు భూ బాధితులు పారిశ్రామికవేత్తలపై పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టే వరకు వ్యవహారం వెళ్లింది. కొందరు పారిశ్రామికవేత్తలు ఎస్సీ, ఎస్టీల కేసులు కూడా ఎదుర్కొన్నారు. మొదలుపెట్టిన పనులు పూర్తి చేయలేక ఐదేళ్ల పాటు నానా ఇబ్బందులు పడిన పారిశ్రామికవేత్తల విషయంలో ఏపీఐఐసీ అధికారులు మరోలా ప్రవర్తిస్తున్నారు.



## రాష్ట్రానికి మంచి పేరు తెచ్చారు

### మేజర్ రాంగోపాల్ నాయుడుకు మంత్రి లోకేశ్ ప్రశంస

కీర్తిచక్ర అవార్డు పొందిన ఆర్మీ మేజర్ మల్లా రాంగోపాల్ నాయుడు కుటుంబ సభ్యులతో గుంటూరు జిల్లా ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేశ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. రాంగోపాల్ నాయుడు మరాఠా లైట్ ఇన్ ఫాంట్రీ, 56వ బెటాలియన్, రాష్ట్రీయ రైఫిల్స్ మేజర్‌గా పనిచేస్తున్నారు. జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద ప్రాణాలకు తెగించి నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతోపాటు తోటి సైనికులను రక్షించారు. దీంతో మేజర్ రాంగోపాల్ నాయుడును ఈ ఏడాది మే 22న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీర్తిచక్రతో సత్కరించారు. ఈ అవార్డుకు ఎంపికైన మొట్టమొదటి తెలుగు వ్యక్తిగా రాంగోపాల్ నాయుడు నిలిచారు. ఈ సందర్భంగా రాంగోపాల్ నాయుడును మంత్రి లోకేశ్ అభినందించారు. దేశంతోపాటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణంగా ఉందని ప్రశంసించారు.



### జైలు నుంచి బయటకు వచ్చి తొడగొట్టి చెప్పాను

## ఆలేరు సభలో రేవంత్ రెడ్డి

ఆలేరులో రూ.1500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చామని వెల్లడి

60 కిలోల బంగారంతో యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణం

మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం.. అడ్డుకుంటే ఊరుకోం అని హెచ్చరిక

బీఆర్ఎస్ అంటే 'దెయ్యాల రాజ్య సమితి' అని తీవ్ర విమర్శలు

పార్టీలో దెయ్యాలు చేరారని ఆ పార్టీ నాయకురాలే చెప్పారన్న ముఖ్యమంత్రి

నన్ను జైలుకు పంపిన వారిని గద్దె దించుతానని శపథం చేశానని, ఆ విధంగా తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆలేరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, "నాకు ఇతర కోరికలేమీ లేవు. నన్ను జైలుకు పంపిన వ్యక్తిని పదవి నుంచి తొలగించాలనుకున్నాను. పట్టుదలతో వారిని గద్దె దించడమే కాకుండా,

## 700 ఏళ్ల తర్వాత ఓ కొలిక్కి వచ్చిన మర్డర్ మిస్టరీ!

2లో



## పత్రికా రంగం పుంజుకోవడం.. పేపర్ పరిశ్రమకు సానుకూలాంశం

2లో





## ఏపీ విద్యుత్ సంస్కరణలు

# దేశానికే ఆదర్శం

విశాఖను ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దడంపై సీఎం చంద్రబాబు సమీక్ష

ఏపీ ఇంధన పరివర్తన ప్రణాళికపై నీతి ఆయోగ్, ఐఎస్ఈజీ ఫౌండేషన్‌తో ప్రభుత్వ ఒప్పందం

ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులు-వినియోగదారులుగా నూతన విధానాలు

2029 నాటికి 78.50 గిగావాట్ల సౌర విద్యుత్, 35 గిగావాట్ల పవన విద్యుత్ లక్ష్యం

క్లీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులు

పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ ఎనర్జీ ఉత్పత్తికి ప్రాధాన్యత

2లో

# టీడీఆర్ ట్విస్ట్

వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన టీడీఆర్ బాండ్‌ల విలువను తగ్గిస్తూ కూటమి ప్రభుత్వం పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. అక్రమ పద్ధతిలో అధిక విలువతో బాండ్‌లు పొందిన వారికి దిమ్మదిరిగే నిర?యం తీసుకుంది. తణుకు మునిసిపాలిటీ పరిధిలో గజం స్థలానికి రూ.20వేలు వంతున లెక్కకట్టి బాండ్‌లు జారీ చేయడం ద్వారా 18 ఎకరాల భూమిని సేకరించారు. కూటమి ప్రభుత్వం గజం ధర రూ.1100 నిర్ధారిస్తూ నాలుగు రెట్లు అధికంగా రూ.4400 ధరతో బాండ్ల విలువ నిర్ధారించింది. ఈ చర్యతో దళారుల కళ్లు బైర్లు కమ్మాయి. తణుకు మునిసిపాలిటీ పరిధిలో కంపోస్ట్ యార్డు విస్తర ణకు కొంత భూమి, మాస్టర్ ప్లాన్‌లో గ్రీన్ ఫీల్డ్ ఉందని ఇంకొంత భూమి, పేదల ఇళ్ల కోసం కేటాయించిన స్థలాలకు రహదారి అంటూ మరికొంత భూమిని సేకరించారు. దానికి టీడీఆర్ బాండ్‌లు జారీ చేశారు. పట్టణంలోని స్థలాలతో సమానంగా గజం విలువ రూ.20 వేల నుంచి రూ.22వేల వరకు నిర్ధారించారు. అందుకు నాలుగు రెట్లు అంటే 20 ఎకరాలకు దాదాపు రూ.800 కోట్లు విలువైన బాండ్‌లు జారీ చేసేశారు. పశ్చిమలో అతి పెద్ద కుంభకోణంగా విమర్శలు రావడంతో అప్పటి నామమాత్రపు చర్యలు తీసుకుంది. మొక్కుబడి దర్యాప్తులతో సరిపెట్టి టీడీఆర్ బాండ్‌లకు కార కులైన వారిని పట్టించుకోలేదు. బాండ్‌ల జారీలో కీలకమైన వైసీపీ నేతలను వెనకేసుకొచ్చింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కథ అడ్డం తిరిగింది. ప్రభుత్వం సీబీసీఐడీ దర్యాప్తు చేపట్టింది. మరోవైపు గత బాండ్‌లను రద్దు చేస్తూ వ్యవసా య భూములను ప్రామాణికంగా తీసుకుని బాండ్‌లు జారీ చేయాలని సూచించింది. **దళారులకు చెక్ పెట్టిన ప్రభుత్వం** టీడీఆర్ బాండ్‌లు పొందిన తర్వాత కూటమి ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటును దళారులు అవకాశంగా తీసుకున్నా రు. వ్యవసాయ భూమి ఆధారంగా బాండ్‌లు ఇవ్వాలని ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. అది కూడా అనుకూలంగా మలచుకోవాలని దళారులు ప్రయత్నించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డోర్ నెంబర్, ఎల్‌పి నెంబర్ మార్చుకుని అధిక ధర ఉండేలా చూసుకున్నారు. గజం విలువ రూ.20వేలు ఉన్నట్లు లెక్కలు వేసి మునిసిపాలిటీకి సమర్పించే ప్రయత్నం చేశారు. అందుకు నాలుగు రెట్లు విలువైన బాండ్‌లు జారీచేయించుకునేలా పావులు కదిపా రు. బాండ్‌లు గజాల రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. దానిని అడ్డం పెట్టుకుని మళ్లీ లాబీయింగ్‌కు దళారులు ప్రయత్నం చేశారు. ఈ భాగోతాన్ని గమనించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాక ృష? టీడీఆర్ బాండ్‌ల విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తా వించడంతో ప్రభుత్వం, మునిసిపాలిటీ అప్రమత్తమైంది. కొత్త ప్రతిపాదన తెరపైకి తెచ్చారు. కంపోస్ట్ యార్డు, గ్రీన్ ఫీల్డ్, కొత్త రహదారి కోసం ప్రభుత్వం సేకరించిన 18 ఎకరాల భూమి ధరను రూ.55 లక్షలుగా నిర్ధారించారు. గజం విలువ దాదాపు రూ.1100గా నిర?యించారు. అందుకు నాలుగు రెట్లు అంటే గజానికి రూ.4400 విలువైన బాండ్‌లు మాత్రమే ఇచ్చారు. బాండ్‌ల యజమానులతో సంబంధం లేకుండా గతంలో జారీ చేసిన వాటి ధరలను మార్చేశారు. ఇప్పుడు వాటి విలువ రూ.4400 కావడంతో దళారుల కళ్లు బైర్లుకమ్మాయి. బాండ్‌లు కొత్తగా ఇవ్వాల్సిన అవసరం లేకుండా పాత ధర మార్పు చేశారు. ఎవరికైనా బాండ్‌లు విక్రయించుకుంటే గజానికి రూ. 4400 మాత్రమే లెక్క చూపుతుంది. గతంలో అడ్డదారిలో అధిక ధరలకు మంజూ రైన బాండ్‌లపై కూటమి ప్రభుత్వం ట్విస్ట్ ఇచ్చింది.

# ఇదేం తీరు?

**ఈవోటీ తాత్సారమెందుకు?** ఉదాహరణకు రత్నం మోటార్స్ లిమిటెడ్ మల్లవల్లిలో వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల తయారీ యూనిట్ల ఏర్పాటుకు ముందుకొచ్చింది. రైతుల అవసరాలు చెబితే, పరిశోధనలు చేసి ఆ అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో అధునాతనమైన యంత్రాలను తయారు చేసి ఇస్తుంది. అతి తక్కువ ఖర్చుతో వ్యవసాయ పనిముట్లను సిద్ధం చేస్తుంది. ఈ సంస్థ తాము పొందిన స్థలంలో నాలుగు యూనిట్లను ఏర్పాటు చేస్తోంది. ఒకదాని పనులు పూర్తయ్యాయి. రెండు, మూడు, నాలుగు యూనిట్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. కిందటి వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీఐఐసీ, రైతుల మధ్య నెలకొన్న సమస్య కారణంగా ఐదేళ్ల పాటు ఈ పనులు ముందుకు తీసుకెళ్లలేదు. ఇప్పుడు ప్రభుత్వం మారటంతో ఆ సంస్థ పనులు కూడా ప్రారంభించింది. పనులు ప్రారంభించే సంస్థకు ఏపీఐఐసీ ఈవోటీ ఇవ్వాలి. అలా ఇస్తేనే నిరీ?త సమయంలోపు ఆ సంస్థ పనిచేయగలదు. ఇలాంటి వాటికి ఈవోటీలు ఇవ్వటం వల్ల ఇప్పటికే మొదలైన పనులను త్వరగా పూర్తిచేస్తాయి. కానీ, అసలు పనులే ప్రారంభించని సంస్థల భూ కేటాయింపులను పునరుద్ధరించి, పనులు చేస్తున్న సంస్థలకు సమయం ఎందుకు ఇవ్వట్లేదో అర్థం కావట్లేదు. పనులు మొదలుపెట్టిన సంస్థలకు కూడా తగిన అవకాశాలు కల్పిస్తే అవి కూడా త్వరగా ఉత్పాదకతను ప్రారంభిస్తాయి. ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తాయి. కాబట్టి ఈ అంశాలపై ఏపీఐఐసీ ఉన్నతాధికారులు ద ృష్టి సారించాల్సిన అవసరం ఉంది. **తప్పు ఎవరిది?** వైసీపీ హయాంలో రైతులతో నెలకొన్న సమస్యలను పరిష్కరించటంలో ఏపీఐఐసీ అ?ధికారులు సరిగ్గా వ్యవహరించలేదన్న విమర్శలు ఉన్నాయి. నాడు రైతులు కోర్టులను ఆశ్రయించగా, వారితో సంప్రదింపులు జరిపి సమస్యలను పరిష్కరించుకోమని న్యాయస్థానాలు సూచించినా కూడా అధికారులు అంతులేని నిర్లక్ష్యాన్ని చూపించారు. ఫలితంగా పారిశ్రామికవేత్తలు నానా ఇబ్బందులు పడ్డారు.

# ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శం

ఆంధ్రప్రదేశ్‌ను ఇంధన స్వయం సమ ృద్ధిగా తీర్చిదిద్దడంతో పాటు, విశాఖపట్నంను ఒక ప్రముఖ ఆర్థిక కేంద్రంగా అభివ ృద్ధి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించింది. ఈ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో నీతి ఆయోగ్ ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా రాష్ట్ర ఇంధన పరివర్తన ప్రణాళికపై (స్టేట్ ఎనర్జీ ట్రాన్సిషన్ రోడ్ మ్యాప్) ప్రభుత్వం, నీతి ఆయోగ్, మరియు ఐఎస్‌ఈజీ ఫౌండేషన్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది.

**విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**
సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యుత్ రంగంలో గతంలో చేపట్టిన సంస్కరణలను గుర్తుచేశారు. ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శమని అన్నారు. "1998లోనే దేశంలో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. 2014లో పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత ఇచ్చాం, అదే ఇప్పుడు అత్యంత చవకైన విద్యుత్ ఉత్పత్తికి మార్గం సుగమం చేసింది. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో, దానిని విద్యుత్ రంగంలో వినియోగించుకుని అదుతేలు సాధించాం," అని ఆయన అన్నారు. ప్రజలే విద్యుత్ ఉత్పత్తిదారులుగా, వినియోగదారులుగా మారేలా నూతన విధానాలను అమలు చేస్తున్నామని, దీనివల్ల విద్యుత్ సరఫరా నష్టాలుండవని ముఖ్యమంత్రి వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే రవాణా ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. సౌర, పవన విద్యుత్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందుకు అవసరమైన వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలు నెరవేర్చడంలో నీతి ఆయోగ్ సహకారం కూడా అవసరమని ఆయన కోరారు. పెరుగుతున్న డిమాండ్, పెరుగుతున్న ఉత్పత్తి సామర్థ్యం

ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 27.3 గిగావాట్లుగా ఉంది. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 2019లో 55.6 బిలియన్ యూనిట్లు ఉండగా, 2025 నాటికి ఇది 69.7 బిలియన్ యూనిట్లకు చేరింది. ఇందులో పారిశ్రామిక రంగానికి 4.8 శాతం, గ ృహ వినియోగానికి 5.1 శాతం మేర డిమాండ్ పెరిగింది. రాబోయే సంవత్సరాల్లో ఈ డిమాండ్ మరింత పెరగనుంది. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 88.6 బిలియన్ యూనిట్లకు, 2035 నాటికి 163.9 బిలియన్ యూనిట్లకు చేరుకుంటుందని అంచనా.

**క్లీన్ ఎనర్జీ లక్ష్యాలు – భారీ పెట్టుబడులు** ఈ పెరుగుతున్న డిమాండ్‌ను ద ృష్టిలో ఉంచుకుని, ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద ప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్దేశించుకుంది. 2029 నాటికి 78.50 గిగావాట్ల సౌర విద్యుత్, 35 గిగావాట్ల పవన విద్యుత్, 22 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్, 1.50 ఎంఎంపీటీఏ (మిలియన్ మెట్రిక్ టన్నుల పర్ యానం) గ్రీన్ హైడ్రోజన్, 25 గిగావాట్ల బ్యాటరీ స్టోరేజ్, 1,500 కేఎల్‌పీడీ (కిలో లీటర్ల పర్ డే) ఇథనాల్, 5,000 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, మరియు 10,000 టీపీడీ (టన్నుల పర్ డే) బయో సీఎన్జీ–సీబీజీ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారు. క్లీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని, దీని ద్వారా 57.7 గిగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐఎస్‌ఈజీ ఫౌండేషన్ ప్రతినిధులు, ఇంధన శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విశాఖపట్నంను ఆర్థిక కేంద్రంగా అభివ ృద్ధి చేసే ప్రణాళికలు, ఇంధన రంగంలో స్వావలంబన సాధించడం ద్వారా రాష్ట్ర సమగ్రాభివ ృద్ధికి ఈ నిర?యాలు దోహదపడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# జైలు నుంచి బయటకు వచ్చి తొడగొట్టి చెప్పాను: ఆలేరు సభలో రేవంత్ రెడ్డి

ఆ కుర్చీలో కూడా కూర్చున్నాను. నా జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నాను. ఇకపై మీ (ప్రజలు) లక్ష్యాలను నెరవేర్చడానికే ఒక సోదరుడిగా కష్టపడతాను. నన్ను జైల్లో పెట్టిన వ్యక్తిని పడగొడతానని జైలు నుంచి బయటకు వచ్చిన రోజే తొడగొట్టి చెప్పాను" అని గుర్తు చేసుకున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలో పర్యటించి, సుమారు రూ.1500 కోట్ల విలువైన పలు అభివ ృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణను అభివ ృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. అదే సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.యాదగిరిగుట్ట ఆలయ అభివ ృద్ధి గురించి మాట్లాడుతూ, "యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు స్వేఛగా నిద్రించేలా, ఆటోలు యథావిధిగా నడిచేలా చర్యలు తీసుకుంటాం. యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణానికి 60 కిలోల బంగారం కేటాయించాలని నిర?యించాం. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో తెలంగాణలో యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటీడీఏ) ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను విశ్వవిద్యాలయ స్థాయికి అభివ ృద్ధి చేస్తాం" అని ముఖ్యమంత్రి వివరించారు."ఎవరు అడ్డుపడినా మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతాం. నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. దేశంలో సబర్మతి, గంగా నదులను ప్రక్షాళన చేయగలిగినప్పుడు, మూసీ నదిని ఎందుకు శుద్ధి చేయకూడదు?" అని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం బెంగళూరు, చెన్నై, ఢిల్లీ నగరాలతో పోటీ పడదని, టోక్యో, న్యూయార్క్ నగరాలతోనే పోటీ పడి అభివ ృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. "బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నవారా నన్ను ప్రశ్నించేది? వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని చెప్పి అక్కడి ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు" అని ఆయన ఆరోపించారు.ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాష్ట్ర బడ్జెట్ రూ.20 లక్షల కోట్లు ఉంటే, కేవలం రూ.2 వేల కోట్లతో పూర్తి చేయాల్సిన ఎస్సెల్బీసీ ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయారు. పదేళ్లలో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. యాదగిరిగుట్టలో అపచారాలకు పాల్పడినందుకే బీఆర్ఎస్ పరిస్థితి ఇలా తయారైంది. మీరు చేసిన పాపాల వల్లే ఈ దుస్థితి వచ్చింది" అని సీఎం అన్నారు. "తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే స్వయంగా చెప్పారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. అది డీఆర్ఎస్.. అంటే దెయ్యాల రాజ్య సమితి. ఈ కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటాను. ఇందుకు పార్టీ కార్యకర్తల పూర్తి సహకారం కావాలి" అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



# 700 ఏళ్ల తర్వాత ఓ కొలిక్కి వచ్చిన మర్డర్ మిస్టరీ!

**ఇంగ్లాండ్‌లో 700 ఏళ్ల నాటి మతగురువు హత్య కేసు ఛేదన**

**కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ పరిశోధకుల కీలక ఆవిష్కరణ**

**ఉన్నత వంశీయురాలి ప్రతీకారమే హత్యకు కారణమని నిర్ధారణ**

**అక్రమ సంబంధాల ఆరోపణలు, బహిరంగ అవమానం పర్యవసానం**

**చర్చి, ప్రభు వర్గాల మధ్య ఆధిపత్య పోరులో మతగురువు బలి**

చరిత్ర పుటల్లో మరుగున పడిపోయిన ఓ హత్య కేసు మిస్టరీ సుమారు 700 సంవత్సరాల తర్వాత వీడింది. ఇంగ్లాండ్‌లో 14వ శతాబ్దంలో జరిగిన ఓ మతగురువు (ప్రీస్ట్) దారుణ హత్య వెనుక ఉన్నది ఓ ఉన్నత వంశానికి చెందిన మహిళ ప్రతీకారమేనని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు తేల్చారు. ఈ సంచలన ఆవిష్కరణ మధ్యయుగపు ఇంగ్లాండ్ నాటి సామాజిక, రాజకీయ ఉద్రిక్తతలను, చర్చి–ప్రభు వర్గాల మధ్య ఆధిపత్య పోరును కళ్లకు కడుతోంది. మే 1337లో జాన్ ఫోర్డ్ అనే మతగురువును కొందరు దుండగులు నగరంలోని ఓ రద్దీ వీధిలో గొంతుకోసి అత్యంత దారుణంగా హత్య చేశారు. ఈ కేసు అప్పట్లో పెద్ద సంచలనం స ృష్టించినప్పటికీ, అసలు హంతకులు ఎవరనేది తేలకుండానే కాలగరరేలో కలిసిపోయింది. తాజాగా, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్రిమినాలజీ చేపట్టిన "మిడీవల్ మర్డర్ మ్యాప్స్" ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ కేసును పరిశోధకులు తిరగదోడారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో నేరపరిశోధనా శాస్త్రవేత్త (క్రిమినాలజిస్ట్) అయిన మాన్యుయెల్ ఐస్నర్, ఈ అధ్యయనానికి రచయిత, అప్పటి మరణ విచారణాధికారుల నివేదికలు (కరోనర్స్ రోల్స్), చర్చి ఆర్కైవ్‌లను లోతుగా అధ్యయనం చేశారు. పరిశోధన ప్రకారం, ఎల్లా ఫిట్జ్‌పేన్ అనే ఉన్నత వంశీయురాలిపై పలు వివాహేతర సంబంధాలున్నాయని ఆరోపణలు వచ్చాయి. అందులో హత్యకు గురైన ప్రీస్ట్ జాన్ ఫోర్డ్‌తో కూడా ఆమెకు అక్రమ సంబంధం ఉందని ప్రచారం జరిగింది. ఈ ఆరోపణల నేపథ్యంలో, చర్చి ఆమెకు కఠిన శిక్ష విధించి, సాలిస్‌బరీ కెథడ్రల్ ప్రాంగణంలో చెప్పులు లేకుండా నడిపించి బహిరంగంగా అవమానించింది. అంతేకాకుండా, విలువైన ఆభరణాలు ధరించకుండా నిషేధం విధించి, మతపరమైన సంస్థలకు పెద్ద మొత్తంలో జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ బహిరంగ అవమానమే హత్యకు దారితీసిన ప్రతీకార చర్యగా ఐస్నర్ విశ్లేషించారు. "ఇంగ్లీష్ ప్రభువర్గాల్లోని ఓ ప్రముఖ వ్యక్తి ఆదేశాలతో జరిగిన హత్యగా మేం దీన్ని చూస్తున్నాం. ఇది పక్కా ప్రణాళికతో, చాలా కూల్ గా అమలు చేసిన హత్య. కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఇందులో పాలుపంచుకున్నారు," అని ఐస్నర్ తెలిపారు. ఎల్లా ఫిట్జ్‌పేన్‌ను బహిరంగంగా అవమానించడం ద్వారా చర్చి, ప్రభు వర్గాలపై తమ నైతిక అధికారాన్ని రుద్దే ప్రయత్నం చేసిందని, ఈ క్రమంలో జాన్ ఫోర్డ్ ఇరువర్గాల మధ్య నలిగిపోయి ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. రికార్డుల ప్రకారం, ఎల్లా ప్రియుడుగా చెప్పబడుతున్న ఫోర్డ్ మొదట ఆమె నడిపిన ఓ దోపిడీ ముఠాలో సభ్యుడేనని, అయితే చివరికి ఆమెను చర్చికి పట్టించడంలో భాగమయ్యాడని, ఇదే అతని హత్యకు కారణమై ఉండవచ్చని ఐస్నర్ సూచించారు. హంతకుల్లో ఒకరు ఫిట్జ్‌పేన్ సోదరుడని, ఇద్దరు ఆమె సేవకులని తేలింది. ఈ ఘటన దోపిడీలు, లైంగిక సంబంధాలు, ప్రతీకార చర్యలతో ముడిపడి, చర్చికి, ఇంగ్లాండ్ ఉన్నత వర్గాలకు మధ్య ఉన్న ఉద్రిక్తతలను బహిర్గతం చేస్తోందని ఐస్నర్ ముగించారు. ఈ పరిశోధన మధ్యయుగపు సమాజంలోని సంక్లిష్ట సంబంధాలపై కొత్త వెలుగును ప్రసరింపజేస్తోంది.

# పత్రికా రంగం పుంజుకోవడం.. పేపర్ పరిశ్రమకు సానుకూలాంశం

దేశంలోని పేపర్ పరిశ్రమలో 2కోట్ల మంది పని చేస్తున్నారని, దేశీయ పరిశ్రమను దిగుమతులు దెబ్బ తీస్తున్నాయని, ఈ రంగంపై ఆధారపడ్డ ప్రతి ఒక్కరూ సంఘటితం కావాల్సిన అవసరం ఉందని నిపుణులు పేర్కొన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న జాతీయ పేపర్ ఎక్స్‌పో (పాప్ ఎక్స్‌పో)–25 శుక్రవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరగనున్న ఎక్స్‌పోను ప్రగతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పరుచూరి నరేంద్ర ప్రారంభించారు. ఇమామీ పేపర్ మిల్స్ సీఎంవో సౌమ్యజిత్ ముఖర్జీ, సతియా ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సతియా, శ్రీఎం పేపర్ బోర్డ్స్ లిమిటెడ్ ఎండీ రుషబ్ షా, ఐపీపీటీఏ జనరల్ సెక్రటరీ ఎంకే గోయల్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ డిప్యూటీ డైరెక్టర్ నటరాజ్, పాపిరస్ ఎక్స్‌పో ఎల్‌ఎల్‌పీ సీఈవో నిర్మల్ కుహద్, పేపర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బీఆర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా నిర్మల్ కుహద్ మాట్లాడుతూ... భారత్‌లో సగటున ఒక్కొక్కరు 15–16 కిలోల పేపర్ వినియోగిస్తుంటే, ప్రపంచవ్యాప్త సగటు 57కిలోల వరకు ఉందన్నారు. భారతదేశంలో తయారవుతున్న, వినియోగిస్తున్న పేపర్‌లో దాదాపు 80% రీసైకిల్డ్ వనరుల నుంచే ఉత్పత్తి అవుతోందన్నారు. ఇమామి పేపర్ మిల్స్ సీఈవో సౌమ్యజిత్ ముఖర్జీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా న్యూస్ ప్రింట్ పేపర్‌కు ఆదరణ తగ్గుతోందన్నారు. రెండు, మూడేళ్లలో పత్రికలు పునర్వైభవం సాధిస్తాయంటున్న అధ్యయనాలు.. భవిష్యత్‌పై ఆశలు రేకెత్తిస్తున్నాయన్నారు. రైటింగ్, ప్రింటింగ్ పేపర్ సంవత్సరానికి 3% వ ృద్ధి నమోదు చేస్తుందన్నారు. అయితే, క్రాఫ్ట్ ప్యాకేజింగ్ విభాగం 8.5% వృద్ధి నమోదు చేస్తుందని, ఈ–కామర్స్ వేగం కారణంగానే ఇది సాధ్యమవుతుందన్నారు. ఐపీపీటీఏ జనరల్ సెక్రటరీ ఎంకే గోయల్ మాట్లాడుతూ పేపర్ పరిశ్రమలో వ ృద్ధికి అపార అవకాశాలున్నాయని, ఈ దిశగా సానుకూల సంకేతాలు కనిపిస్తున్నాయన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ (హైదరాబాద్) డిప్యూటీ డైరెక్టర్ నటరాజ్ మాట్లాడుతూ ఈ తరహా ఎక్స్‌పోల ఆవశ్యకత ఎంతగానో ఉందన్నారు. భారతదేశంలో 80–82% పేపర్ రీసైకిల్ ఉత్పత్తులతోనే తయారవుతుందని పాపిరస్ ఎల్‌ఎల్‌పీ అధ్యక్షుడు బీఆర్ రావు తెలిపారు.

# బీజాపూర్‌లో మరో ఎన్‌కౌంటర్!

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. శుక్రవారం బీజాపూర్ జిల్లా నేషనల్ పార్కు అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో తెలంగాణ మావోయిస్టు పార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ మ ృతి చెందాడు. గురువారం ఇదే అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మ ృతి చెందిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, బలగాల మధ్య అడపా దడపా ఎన్‌కౌంటర్లు జరిగాయని బీజాపూర్ పోలీసులు తెలిపారు. అలా జరిగిన ఎదురుకాల్పుల్లో భాస్కర్ మరణించాడని, అతని వద్ద నుంచి ఏకే47 తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అతను కొమురంభీం, మంచిర్యాల ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఘటనా స్థలం నుంచి భారీ సంఖ్యలో పేలుడు వస్తువులు, విప్లవ పుస్తకాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. నేషనల్ పార్కు అడవుల్లో కూంబింగ్ జరుగుతోందని పోలీసులు చెబుతున్నారు. ఆదిలాబాద్‌జిల్లా బోథ్ మండలం పొచ్చర్లకు చెందిన అడెల్లు అలియాస్ భాస్కర్ 1995లో సాయుధ పోరాటం వైపు అడుగులు వేశాడు. జిల్లాలోని రామక ృషా?పూర్‌లో ఆర్‌ఎంపీ వైద్యుడిగా ఉన్నప్పుడే పీపుల్స్ వార్ పార్టీతో సంబంధాలు ఏర్పరుచుకున్నాడు. ఉత్తర తెలంగాణలోని పలుప్రాంతాల్లో ఆ పార్టీలో పనిచేశాడు. అనంతరం మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాడు. భాస్కర్‌పై 30కి పైగా కేసులు ఉన్నాయి. రూ.25 లక్షల రివార్డు ఉంది.

**ఇద్దరినీ పట్టుకొని చంపారా?** సుధాకర్, భాస్కర్‌లు వరుస ఎన్‌కౌంటర్లలో మరణించడం గమనార్హం. ఈ ఎన్‌కౌంటర్లలో ఇతర మావోయిస్టులు ఎవరూ మరణించకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరికి రక్షణ వలయం ఉంటుంది. కేవలం ఈ ఇద్దరే చనిపోవడంపై పలువురు పట్టుకొని హత్య చేశారని ఆరోపిస్తున్నారు. మీడియాలో వచ్చిన అడెల్లు ఫొటోలను చూసి తమ తమ్ముడేనని నిర్ధారించుకున్నామని అడెల్లు సోదరుడు సీతారం తెలిపారు. ప్రభుత్వం మ ృతదేహాన్ని పంపిస్తే అంత్యక్రియలు చేసి, రుణం తీర్చుకుంటామన్నారు.

**ఏడుగురి లొంగుబాటు** ఛత్తీసగఢ్‌లోని దంతెవాడలో శుక్రవారం ఏడుగురు మావోయిస్టులు లొంగిపోయారు. ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై వీరు లొంగిపోయినట్లు దంతెవాడ ఏఎస్పీ స్మితిక్ రాజనాల తెలిపారు.





# ముస్లింలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు

## సర్పంచ్ అస్లాం భాష..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు ఆర్ఎస్ గాజులపల్లె సర్పంచ్ షేక్. అస్లాం భాష బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. త్యాగ నిరతికి, అల్లాహ్‌పై విశ్వాసానికి ప్రతీకగా బక్రీద్ పండుగ (ఈద్ ఉల్ ఆదా) అని ఆయన అన్నారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతిమానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందన్నారు.స్వార్థం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగనిరతిని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.అన్ని గుణాల కన్నా దానగుణమే ఉత్తమమన్నది బక్రీద్ సారాంశం అన్నారు . ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ బక్రీద్ పండుగ జరుపుకుంటున్నారన్నారు.ప్రవక్తల అచంచలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాత ృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటి చెబుతుందన్నారు. భక్తికి, త్యాగానికి బక్రీద్ ప్రతీకగా నిలుస్తున్న బక్రీద్ పండుగ.. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నదన్నారు. అల్లా ఆశీస్సులతో మహానంది మండలంలోని ప్రజలు, రైతులకు, సకాలంలో వర్షాలు కురిసి, సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనసూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.



## బాచి రెడ్డి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న భూమా కిషోర్ రెడ్డి



**దొర్నిపాడుజూన్ 6 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడుగ్రామానికి చెందిన వైసిపి నాయకుడు బాచిరెడ్డి లక్ష్మీకాంతరెడ్డి అన్న వెంకట క ృష్ణా?రెడ్డి కుమారుడు గోవర్ధన్ రెడ్డి వివాహ వేడుకల్లో ఆర్లగడ్డ వైసిపి నాయకుడు భూమా కిషోర్ రెడ్డి మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, వీరికి బాచిరెడ్డి బ్రదర్స్ ఘన స్వాగతం పలికారు వివాహ వేడుకల్లో అంబటి మహేశ్వర్ రెడ్డి తోపాటు దొర్నిపాడు మండలం వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు డబ్ల్యా గోవిందిన్నే గ్రామానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రాక

**దొర్నిపాడు జూన్ 6 పలివెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని డబ్ల్యా గోవిందిన్నేగ్రామంలో వెలిసిన మూల పెద్దమ్మ దేవరను ఈనెల 8 9, 10 ,తేదీల్లో జరిగే కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించేందుకు ఆళ్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ శనివారం వస్తున్నట్లు దొర్నిపాడు మండల టిడిపి ఇన్చార్జి నీటి సంఘం డి సి ప్రెసిడెంట్ ఏరువ ప్రసాద్ రెడ్డి తెలిపారు, ఆయన మాట్లాడుతూ దేవర సజావుగా విజయవంతంగా జరిగేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించేందుకు ఆమె వస్తున్నట్లు ఆయన తెలిపారు దొర్నిపాడు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది.

## తహాశీల్దార్ ప్రసాద్.





**మహానంది, పల్లె వెలుగు** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని తహాశీల్దార్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండల పరిధిలోని బోయలకుంట్ల- మహానంది రహదారి కాశిరెడ్డి నాయన ఆశ్రమంలోని వ ృద్ధ మహిళలకు భాను స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం చీరలు పంపిణీ చేశారు. బక్రీద్ పండగ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగుట్టు మాబు బాష, సత్యనారాయణ, ఆచారిలకు క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ చెన్నయ్య, దనాల అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించిన అధికారులు



**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్...** నంద్యాల జిల్లా, శ్రీశైలం కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని అధికారులు ప్రారంభించినారు శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహము ప్రారంభమైనప్పటి నుండి తెలంగాణ రాష్ట్రము ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తుంది. లో డిస్పాచ్ అధికారుల ఆదేశాల మేరకు శ్రీశైలం కుడి గట్టు జల విద్యుత్ కేంద్రంలో కూడా అధికారులు విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు శ్రీశైలం జలాశయానికి జూరాల జలాశయం నుండి 9,446 క్యూసెక్కుల వరద నీటి ప్రవాహము కొనసాగుతుంది జలాశయం నుండి అవుట్ ఫ్లో 32,632 క్యూసెక్కులు ప్రవహిస్తున్నాయి శ్రీశైలం డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 835.50 అడుగులుగా నమోదు అయినది జలాశయం పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 215.8070 టీఎంసీ కాగా ప్రస్తుతం 55.7729 టీఎంసీ నమోదు అయినది.



## మహానాడు విజయవంతమైన సందర్భంగా మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అబ్జర్వర్ పోతురాజు రవికుమార్.



**పల్లె వెలుగు నంద్యాల.** కడపలో మే నెల 27 , 28 , 29 వ తేదీలలో జరిగిన మహానాడు 2025 భారీ విజయవంతమైన సందర్భంగా అలాగే నంద్యాల నుంచి అశేష జనవాహిని ఆ మహానాడులో పాల్గొన్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ కలిశారు. అనంతరం నంద్యాల తీర్మానాలను వారు ఇరువురు చర్చించడం జరిగింది. అలాగే నంద్యాల అభివ ృద్ధిపై అధిష్టానం ఫోకస్ పెట్టిందని అభివ ృద్ధి లక్ష్యంగా ముందుకెళుతుందని వారు తెలిపారు.

## ఆవులు, దూడలు, ఒంటెలనువధిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

## నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు యాదవ్



**దొర్నిపాడు జూన్ 6పల్లె వెలుగు న్యూస్** ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, దూడలు ఒంటెలను, వధిస్తే జంతువుల సంరక్షణ చట్టాల ప్రకారం చర్యలు తప్పవని రాష్ట్ర పశువర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు ఆదేశాలను జారీ చేశారని, నంద్యాల జిల్లా గో సంరక్షణవైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులుయాదవ్ అన్నారు, ఆయన ఆదేశాల మేరకు నిషేధిత జంతువుల వదజరగకుండా చూడాలని అన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల సంరక్షణ గోవధ నిషేధ చట్టాల ప్రకారం రాష్ట్రంలో నిషేధం ఉందన్నారు క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు వధ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు, చట్టాలను గౌరవించి స్వఛరేదంగావదను నిషేదించాలని ఆయన కోరారు ,అక్రమ రవాణా చేయకుండా అలా చేసే వారిని నిషేధిత మూగ జీవులను వధిస్తే వాటి చట్టాల ప్రకారము శిక్షలు తప్పమన్నారు, ఈ విషయం ప్రతి హిందూ సోదరుడు గమనించి నిషేధిత జంతువుల వదజరగకుండా చూడాలని ఆయన కోరారు

# దుర్వాసన వెదజల్లుతున్న తాగునీరు..



## స్వచ్ఛమైన నీరు సరఫరా చేయాలి.

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని మెట్ట సమీపాన ఉన్న నీటి ట్యాంకు ద్వారా వచ్చే కలుషిత నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మంచినీటి ట్యాంక్యు ద్వారా వచ్చే నీరు దుర్వాసన వెదజల్లుతోందని,దీంతో రోగాల బారిన పడుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అంటూ వ్యాధులు ప్రబులుతాయని బయోందళనకు గురవుతున్నారు. నీరు తాగేందుకు ఏమాత్రం ఉపయోగంగా లేదని, స్వఛమైన తాగునీరు సరఫరా చేయాలని తెలిపారు. అధికారులు స్పందించి తాగునీరు ట్యాంకులను శుభ్రం చేసి, మంచినీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## కలెక్టర్ మంత్రి చేతుల మీదుగా సన్మానం




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 6 :** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నేషనల్ గ్రీన్ కార్ప్ ( ఎన్జిసి) జిల్లా కోఆర్డినేటర్ పిసిహెచ్ చంద్రశేఖర్ రెడ్డి మెమెంటోను అందుకున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సింగవరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న పి సి హెచ్ చంద్రశేఖర్ రెడ్డి ఎన్జిసి జిల్లా కోఆర్డినేటర్ గా పనిచేస్తూ ఉన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో సేవలందిస్తున్నందుకుగాను పర్యావరణ దినోత్సవం సందర్భంగా న్యాయ శాఖామంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతుల మీదుగా మెమెంటోను అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పి సి ఎస్ చంద్రశేఖర్ రెడ్డిని అభినందించారు

## టెస్లా కారును వెనక్కి ఇచ్చేయనున్న ట్రంప్!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రముఖ వ్యాపారవేత్త, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌ల మధ్య తీవ్ర స్థాయిలో విభేదాలు తలెత్తడం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో, మస్క్‌కు మద్దతుగా ఈ ఏడాది ఆరంభంలో కొనుగోలు చేసిన టెస్లా కారును విక్రయించేందుకు లేదా వేరొకరికి ఇచ్చేందుకు ట్రంప్ ఆలోచిస్తున్నట్లు శుక్రవారం వైట్‌హౌస్ అధికారి ఒకరు వెల్లడించారు.

## నంద్యాల జిల్లా మొట్టమొదటి అవయవదాత సుజాత అమర్ రహే.!




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లాకు చెందిన తేళ్లపూరి గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుజాత బ్రెయిన్ డెడ్ కావడంతో వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో కర్నూల్లో నేడు అవయవ దానం చేయడం జరిగింది. సుజాత పార్థివ దేహం నేడు నంద్యాలలోని బొమ్మల సత్రం బ్రిడ్జి దగ్గరికి చేరుకోగానే నంద్యాల జిల్లాలోనే మొట్టమొదట అవయవదానం చేసిన సుజాత పార్థివ దేహానికి ఘనంగా నివాళులు అర్పించిన ప్రభుత్వ అధికారులు , పోలీస్ అధికారులు , ప్రజా %ు% స్వచ్ఛంద సంఘాలు , స్థానిక ప్రజలు నివాలులు అర్పించడం జరిగింది.! అమర్ రహే సుజాత నినాదాలు చేశారు.!



# యోగాంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

## తహశీల్దార్ పి.రమాదేవి.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది దేవస్థానంలో జూన్ 7వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహానంది తహశీల్దార్ పి. రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న యోగాంధ్రా -2025 కార్యక్రమం మహానంది దేవస్థానం ప్రాంగణంలో శనివారం ఉదయం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యోగా అనేది మన జీవితంలో ప్రతి రోజూ ఒక భాగంగా చేసుకుంటే, అందరూ ఆరోగ్యంగా జీవించడానికి దోహదపడుతుందని తెలిపారు. అందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి యోగా ప్రతి రోజు సాధన చేయాలని తెలిపారు. కావున మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఫోర్త్ ఎస్టేట్ కు బాసటగా కూటమి సర్కార్..!






**బాబు పాలనలో విలేకరి పైన దాడులు ఉండవు. యూనియన్లకు అతీతంగా వర్కింగ్ జర్నలిస్టులకు ప్రతిఫలాలు అందిస్తాం. నంద్యాల ప్రెస్ క్లబ్ ఏర్పాటుతో పాటు అన్ని న్యాయమైన ప్రయోజనాలను అందించేందుకు కృషి చేస్తాం. ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఐరా) కార్యాలయ ప్రారంభంలో న్యాయ,మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డీ ఫరూఖ్.**

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం అందించే పథకాలను,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల దరికి చేరుస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తెస్తూ సావధానంగా పరిష్కరించేందుకు నిరంతరం క ృషి చేస్తున్న ఫోర్త్ ఎస్టేట్ (పాత్రికేయ) రంగానికి కూటమి సర్కార్ బాసటగా నిలుస్తుందని న్యాయ,మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డీ ఫరూఖ్ అన్నారు. శుక్రవారం ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయాన్ని ఐరా రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్, నారాయణ ఆధ్వర్యంలో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయ,మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డీ ఫరూఖ్ మాట్లాడుతూ జర్నలిస్టులు న్యాయమైన హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు హయాంలో వర్కింగ్ జర్నలిస్టులకు అనేక రకాలుగా లబ్ధి చేకూర్చామన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తానన్నారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ జారీ అయ్యేలా సమాచార శాఖ మంత్రికి సిఫారసు చేయనున్నామన్నారు. ఐరా కుటుంబ సభ్యులు కోరిన విధంగా 6 హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద ృష్టికి, అధికారుల వద్దకు ఈ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారం చేయిస్తానన్నారు. జిల్లాలో ఒక విప్లవానికి నాందిగా ఐరా నిలవాలన్నారు. కొత్తగా ఏర్పడిన ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ జర్నలిస్టులు స్వేఛగా వార్తలు రాయడానికి ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించిందన్నారు. ప్రభుత్వానికి , ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందన్నారు. జర్నలిస్టులంతా ఏక తాటి పైకి వచ్చి అన్యాయాన్ని ఎదిరించాలన్నారు. సమాజంలోని సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టుల కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో పాత్రికేయులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. అనంతరం నేషనల్ విద్యా సంస్థల అధినేత ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఐకమత్యంగా ఉండాలన్నారు. జర్నలిస్టుల వెలేర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో వర్కింగ్ జర్నలిస్టుల కోసం ట్రిపుల్ బెడ్ రూమ్,ఉచిత బీమా వంటి సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. అంతే కాకుండా అత్యంత ఇబ్బందికర ప్రాంతాలలో కూడా వార్తలు అందిస్తూ ప్రజలను అప్రమత్తం చేసిన జర్నలిస్టు సైనికులకు సలాం తెలిపారు. అనంతరం ఉర్దూ డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్టర్ అస్మదుద్దీన్ మాట్లాడుతూ వార్తల ప్రచురణలో పాత్రికేయులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎలాంటి పరిస్థితిల్లో కూడా వార్తలు అందించడం విశేషం అన్నారు. నంద్యాల జిల్లాలో ఏర్పడిన నూతన ఐరా మరో అధ్యాయం లిఖించాలన్నారు. ఆదర్శప్రాయంగా వార్తలు అందిస్తూ ప్రజలకు మంచి చేయాలని కోరారు. మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న హుస్సేని, గోస్పాడు మండల కన్వీనర్ తల రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ప్రారంభోత్సవానికి మంత్రి ఫరూఖ్ తో కలిసి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. న్యాయ శాఖ మంత్రి ఫరూఖ్ అని విధాలుగా పాత్రికేయులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి సంక్షేమం కోసం పని చేస్తారని, ప్రభుత్వం నుంచి పాత్రికేయుల హక్కులను సాధించడం కోసం ఐరా పని చేయాలని అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి ఫరూఖ్ చేతుల మీదుగా 25 మంది సీనియర్ పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వారి అనుభవాలను ఐరా సభ్యులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి జాషువ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుబ్బారాయుడు, జయ ప్రకాశ్ గౌరవ సలహాదారులు దేవేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ బాబు, జిల్లా అధ్యక్షులు లెజెండ్ శీను, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగా రావు, సన్మాన గ్రహీతలు, సీనియర్ పాత్రికేయులు కంభం సతీశ్ కుమార్, కిషోర్, షరీఫ్, రమణ రెడ్డి, పసుపులేటి జనార్దన్, జాకీర్ హుస్సేన్, ఇక్బాల్ హుస్సేన్, నాగ ప్రసాద్, గంగాధర్ రెడ్డి, వెలుగొండారెడ్డి, నాగవర్ధన్ రెడ్డి, చల్లా మధు, ప్రదీప్, మహేష్ బాబు, రాజేష్, విజయానంద్, చింతల పల్లె వాసు, తదితరులు మరియు టీడీపీ నంద్యాల మండల ప్రధాన కార్యదర్శి మండ్ల గుర్రప్ప , న్యాయవాది బాల స్వామి, జనసేన పార్టీ నంద్యాల సమన్వయకర్త పిడతల సుధాకర్ , సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ.

### నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.



**పల్లె వెలుగు నంద్యాల.** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు ఈ రోజు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 13 మంది పోలీసు సిబ్బంది వారి ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెలేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిరర్యంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది ఇబ్బందులు పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని ఎస్పీ తెలియచేసారు.

## 2025 పదవ తరగతి పునః మూల్యాంకనములో అత్యధిక మార్కులు సాధించిన బాల అకాడమీ విద్యార్థులు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** 2025 పదవ తరగతి ఫలితాలలో బాల అకాడమీ విద్యార్థులు100/ఉత్తీర?తతో అత్యధిక మార్కులతో సత్తా చాటారు. ఈ ఫలితాలలో 592/600 మార్కులతో షేక్ అఫియా మొదటి ర్యాంకు, 588/600 మార్కులతో బి.మధు నాని రెండవ ర్యాంకు, 585/600 మార్కులతో ఆరఫ్ నాలుగవ ర్యాంకు సాధించారు. కానీ పదవ తరగతి పునః మూల్యాంకనము ఫలితాలలో బి. మధు నాని నాలుగు మార్కులు సాధించి 592/600 మార్కులతో ప్రధమ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఆరఫ్ నాలుగు మార్కులు సాధించి 589/600 మార్కులతో రెండవ ర్యాంక్ సాధించాడు. ఈ విద్యార్థులు కనబరిచిన ప్రతిభతో బాల అకాడమీలో 590 కి పైగా ఇద్దరు విద్యార్థులు మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బాల అకాడమీ ప్రిన్సిపల్ మాధవి లత , కరస్పాండెంట్ ఎం.జీ.వి రవీంద్రనాథ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు,విద్యార్థులతల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## బక్రీద్ పండుగను పురస్కరించుకుని నంద్యాలలో ఈద్గా నందు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రవ్యాప్తంగా రేపు ఉదయం బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా నంద్యాల భీమవరం రోడ్డులోని ఆల్ ఫురఖాన్ ఈద్గా వద్ద జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ మంత్రి నస్యాం మహమ్మద్ ఫరూక్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈద్ నమాజ్ కోసం పెద్ద సంఖ్యలో ముస్లింలు ఈద్ కు చేరుకొనున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ, శు భ్రత, తాగునీటి సౌకర్యం వంటి అంశాల్లో ఎటువంటి లోపం లేకుండా చూడాలని ఈద్గా కమిటీతో పాటు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం శాంతి,త్యాగానికి ప్రతీక. ఈ పర్వదినాన్ని అందరూ సోదరభావంతో జరుపుకోవాలని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రజలందరికీ హ ృదయపూర్వక ఈద్ శుభాకాంక్షలు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అభివ ృద్ధి మరియు ఐక్యత వైపు పయనించాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.



## బక్రీద్‌కు ఆవులు, ఒంటెలను వధిస్తే చర్యలు




**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 06** బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, దూడలు, ఒంటెలను వధిస్తే.. జంతు సంరక్షణ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ సభ్యులు హెచ్చరించారు. జంతు సంరక్షణ, గోవధ నిషేధ చట్టాల ప్రకారం రాష్ట్రంలో ఈ జంతువుల వధపై నిషేధం ఉందని శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పత్రం అందజేశారు. ఈ చట్టాలను గౌరవించి, వీటిని వధించరాదని కోరారు.ఈ కార్యక్రమానికి పరిషత్ జిల్లా అధ్యక్షులు మరియు బజరంగ్దళ్ యువకులు పవన్ కుమార్, సి రామలింగ, తిక్ స్వామి, మల్లికార్జున, జగన్నాథ ఆచారి, తుంబలం సిద్ధప్ప, గాదిలింగ, బోయ సిద్ధప్ప, బోయ శీను, బోయ సేకన్న, మహాదేవ్, కార్తీక్, హొలగుంద మండల వివిధ గ్రామ హిందూవులు పాల్గొన్నారు.

## 15 మంది జూదరులు అరెస్ట్

### 52 వేల రూపాయలు ఆరు ద్విచక్ర వాహనములు 7 చరవానులు



**మంత్రాలయం పల్లెవెలుగు ప్రతినిధి :** కోసిగి మండలం పరిధిలోని శుక్రవారం రోజున మధ్యాహ్నం కోసిగి ఎస్సై జి హనుమంత్ రెడ్డి వారి సిబ్బందితో కలిసి కోసిగి మండలం పెద్ద బొంపల్లి గ్రామ పరిధిలోని అంజనేయ పొలంలో 15 మంది బయట ప్రదేశంలో పేకాట అందర్ బందర్ ఆడుతున్న వారిని కోసిగి ఎస్ఐ హనుమంత రెడ్డి వారి సిబ్బంది సహాయంతో చుట్టుముట్టి పట్టుకుని వారి వద్ద నుండి 52,000 నగదును ఆరు మోటార్ సైకిల్ లను మరియు 7 చరవానులను వారి వద్ద నుండి 52 పేకముక్కలను స్వాధీనంలోకి తీసుకొనిపట్టుకొని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగినదని మరియు సీఐ మంజునాథ్ చెప్పారు చిన్న బొంపల్లి గ్రామానికి చెందిన 9వ్యక్తులు రాంపురం గ్రామానికి చెందిన ఇద్దరు ఐరన్ గల్లు కు చెందిన వారు ఇద్దరు గ్రామానికి చెందిన వాళ్లు మొత్తం 15 మంది జూదరులను అరెస్టు చేయడం జరిగిందని అలాగే మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటామనికోస్గి సీఐ మంజునాథ్ విలేకరుల సమావేశంలో చెప్పారు.

## రెగ్యులర్ తహసీల్దారుగా పద్మావతమ్మ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 6:** బండి ఆత్మకూరు మండలానికి తహశీల్ధారుగా పద్మావతమ్మను నియమిస్తూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మహానంది మండలంలో తాసిల్దార్ గా పని చేస్తున్న పద్మావతమ్మ డిప్యూ స్టేషన్ పై బండి ఆత్మకూరు మండల తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్నారు. పద్మావతమ్మను తహసీల్దారుగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా శ్రీశైలంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తున్న శ్రీనివాసులును బండి ఆత్మకూరు మండలానికి రీ సర్వే డిప్యూటీ తహసిల్దారుగా గా నియమిస్తూ కలెక్టరు రాజకుమారి గనియ ఉత్తర్వులు జారీ చేశారు.

## వినియోగదారులతో ట్రాన్స్కో దోబూచులాట

### గంటలు గంటలుగా సరఫరాలో అంతరాయం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 6:** ఏ లాంటి ముందస్తు సమాచారం లేకుండానే విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారులతో దోబూచులాట ఆడుకుంటున్నారు. మా ఇష్టం వచ్చినప్పుడు విద్యుత్ సబ్ స్టేషన్ల లో మరమ్మతులు చేసుకుంటాం! మీ చావు మీరు చావండి అనే రీతిలో విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటలు గంటలుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నప్పటికీ ప్రజల పక్షాన ఉండి నిలదీయాల్సిన ప్రతిపక్ష నాయకులు నోరు మెదపడం లేదు. ఇక అధికారంలో ఉన్న నాయకుల సంగతి అయితే సరే సరి! కరెంటు పోయిందా! అంటూ వినియోగదారులనే ఎదురు ప్రశ్నిస్తూ ఉండడం సర్వసాధారణంగా మారింది. శుక్రవారం రాత్రి 11 గంటల నుండి 12 గంటల వరకు అంటే ఒక గంట విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడింది. ఈ విషయంలో ఇదేమని ప్రశ్నించే నాధులే కరువయ్యారు. విద్యుత్ సబ్ స్టేషన్ లో కొత్త బ్రేకర్ల ఏర్పాటు పేరుతో శనివారం ఉదయం 10 నుండి 12:30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు ఈ విషయంలో వినియోగదారులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంలో విద్యుత్ శాఖ అధికారుల ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే రోజు సాయంత్రం మరో రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. సరఫరా నిలిపివేసిన సమయంలో వినియోగదారులు సబ్ స్టేషన్ కు ఫోన్ చేస్తే సమాధానమే ఉండదు. విద్యుత్ మరమ్మతులు చేసే సమయంలో అధికారులు వినియోగదారులకు ముందస్తు సమాచారం అందజేయాలని వినియోగదారులు కోరుకుంటున్నారు. వారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని వినియోగ దారులుదారులు హెచ్చరిస్తున్నారు.

## ప్రశాంతంగా దేవాలయ భూముల కౌలు వేలంపాటలు.



**రుద్రవరం. జూన్ 06 పల్లె వెలుగు :** మండలంలోని ఎల్లా వత్తుల గ్రామంలో దేవాలయ భూముల కౌలు వేలంపాటలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ వేలం పాటలు దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి పీవీ నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ నాగేశ్వర స్వామి ఆలయాలకు సంబంధించి ఉన్నటువంటి భూములకు వేలంపాటలు నిర్వహించగా రూ 2 లక్షల వచ్చినట్లు ఈవో బీవీ నరసయ్య తెలిపారు. ఈ వేలం పాటలో దేవాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, ఆలయ సిబ్బంది గ్రామ సర్పంచ్ చంద్రమోహన్, గ్రామ పెద్దలు లక్ష్మిరెడ్డి, పుల్లయ్య, క ృష?మూర్తి రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే జీఎస్ఆర్

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**- మొదటి విడతలో ఇళ్లు రానివారు ఆందోళన చెందొద్దు..**

**- అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చే బాధ్యత నాది..**

**- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరీ పత్రాల అందజేత**

**- ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ**

**భూపాలపల్లి జూన్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:** పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. కమలాపూర్, నాగారం, ఆజంనగర్, నందిగామ, పంబాపూర్, దూదేకులపల్లి, గొల్లబుద్దారం, రాంపూర్, ఆముదాలపల్లి, కొంపల్లి, గుడాడ్ పల్లి, గొర్లవీడు, వజినేపల్లి, నేరేడుపల్లి, ఎస్.యం కొత్తపల్లి, మోరంచపల్లి, శ్యాంనగర్ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ముఖ్య అతిథిగా హాజరై పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సభా వేదికలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ...




పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం రూ.22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నిరోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ... గత పదేళ్లుగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు ఇళ్లు మంజూరు కాలేదని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ పోస్టర్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే..** రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు విద్యాశాఖ ఈరోజు నుండి 19వ తేదీ వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాగా, ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కమలాపూర్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ నెల 19వరకు ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఆ కార్యక్రమాలను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలి...

### తంపుల్లూర్ మహారాజ్ శ్రీ సద్గురు శివ నంద శివచార్య



**నారాయణఖేడ్ జూన్/6/ పల్లె వెలుగు** నాగల్ గిద్ద మండలం దామర్గిద్దలో భక్తులకు ప్రవచనాలు వివరిస్తున్న తంపుల్లూర్ మహారాజ్ దృశ్యం.. ప్రతి ఒకరు భక్తి భావంతో మెలగాలని తంపుల్లూర్ మహారాజ్ శ్రీ సద్గురు శివానంద శివాచార్య మహారాజ్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలో శివలింగ. నంది. శ్రీ లక్ష్మీ మాత విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం చేతుల మీదుగాఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు భక్తులకు వివరించారు కాగా ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు పి సుధాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు సాగర్ సెట్ కర్ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శివాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి రెవెన్యూ సదస్సులు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి జూన్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:** భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలం ఎస్ ఎం కొత్తపల్లి, చిట్యాల మండలం దూతపల్లి గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్జీదారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్, రిజిష్టర్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిస్టర్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుల సమస్య పరిష్కారంలో కార్యాలయాల చుట్టూ త్రిప్పుకోవద్దని, సదస్సులకు ఆర్జీలు అందించేందుకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దరఖాస్తులను క్షుణ?ంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భూపాలపల్లి, చిట్యాల తహసీల్దార్లు శ్రీనివాసులు, ఇమాం పాషా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



**భూపాలపల్లి జూన్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:** నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ, సౌభ్రాతుత్వంతో ఎలాంటి విభేదాలు లేకుండా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అన్ని మతాలను గౌరవించే భారతదేశ సంస్కృతిలో బక్రీద్ పండుగ విశేష స్థానం కలిగి ఉందని ఆయన అన్నారు. ఈ పండుగను శాంతియుతంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో కూడిన సుఖసంతోషాలు నిండిన జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు.

## అట్టహాసంగా తల్లోజు ఆచారి జన్మదిన వేడుకలు



**పల్లె వెలుగు న్యూస్ ( ఆమనగల్లు ) :** శుక్రవారం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి జన్మదిన వేడుకలు అమనగల్ పట్టణములో బీజేపీ శ్రేణులు అట్ట హాసంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని అయ్యప్ప దేవస్థానం నుంచి బీజేపీ శ్రేణులతో కలిసి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ కు చేరుకున్నారు. అనంతరం బీజేపీ శ్రేణులతో కలిసి ఆచారి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు. అభిమానులు తరలివచ్చి ఆచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందే హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చరవణిలో ఆచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు జంతుక జానయ్య, గోరటి నరసింహ, మొండ వెంకటయ్య, మహేష్ సర్కార్, బాబా పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 06:** మండల పరిధిలోని నిద్రఘట్ట పంచాయతీ ఎర్రగుంటపల్లి గ్రామం షాప్ నంబర్ 34 రేషన్ షాపు డీలర్ శిల్ప శివలింగప్ప యాదవ్ దివ్యాంగురాలు నాగమ్మ మరియు హృదయ ఘాత అనారోగ్య బాధితుడు వన్నప్ప లకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ పంపిణీ విధానంలో భాగంగా వారికి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను శిరసా వహించి ప్రజలకు రేషన్ పంపిణీలో ఎలాంటి అవకాతవకలు లేకుండా సామరస్యంగా ప్రజలతో మమేకమై పంపిణీ చేయగలుగుతున్నామని హర్షం వ్యక్తం చేశారు. అలాగే లబ్ధిదారులైన వృద్ధులకు , బెడ్ పేషెంట్లకు ఇంటి దగ్గరికి వెళ్లి రేషన్ పంపిణీ చేస్తామని వారు ప్రకటనలో తెలిపారు.

## కెంకెరలో సజావుగా రేషన్ పంపిణీ కార్యక్రమం



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 06:** మండల పరిధిలోని కెంకెర గ్రామం హేమావతి పంచాయితీ నందు షాప్ నంబర్ 30 గల రేషన్ షాప్ డీలర్ జ్యోతి తిప్పే స్వామి యాదవ్ లు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ పంపిణీ విధానంలో భాగంగా లబ్ధిదారులకు సజావుగా రేషన్ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవకతవకలు లేకుండా సామరస్యంగా ప్రజలతో మమేకమై రేషన్ పంపిణీ జరుగుతోందని, అలానే లబ్ధిదారులైన వృద్ధులు బెడ్ పేషెంట్లు వారి ఇంటి దగ్గరికి వెళ్లి రేషన్ పంపిణీ చేస్తామని డీలర్ జ్యోతి తిప్పేస్వామి యాదవ్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు ఆయన సూచించారు.

## ముస్లిం సోదరులకు, పోలీసు సిబ్బందికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** బక్రీద్ పండుగ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ముస్లిం సోదరులకు , పోలీసు సిబ్బందికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు శుక్రవారం తెలిపారు .బక్రీద్ పండుగ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని, అల్లాహ్ అందరిని ఆశ్వీరదించాలని జిల్లా ఎస్పీ గారు ఆకాంక్షించారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ మళ్ళింపు, పోలీసు బందోబస్తు ఏర్పాట్ల పై పోలీసు అధికారులు గట్టి భద్రత చర్యలు చేపట్టాలని తెలియజేశారు. పుకార్లు, వదంతులను నమ్మకూడదని , ఏ చిన్న సమస్య ఉన్నా డయల్ 100 కి గాని , స్థానిక పోలీసులకు గాని ప్రజలు తెలియజేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ముగిసిన వేసవి ఉచిత క్రీడ శిక్షణ శిబిరం



**భూపాలపల్లి జూన్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆదేశానుసారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గత నెల రోజుల నుండి ఘనంగా నిర్వహించిన వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలను శుక్రవారం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి శ్సి హెచ్ రఘు ముఖ్య అతిథిగా పాల్గొని ఘనపూర్ లోని బాల్ బ్యాడ్మింటన్ క్రీడా క్యాంప్ ను ఘనంగా ముగించడం జరిగినది. ఈ కార్యక్రమములో ఘనపూర్ బాల్ బ్యాడ్మింటన్ క్యాంపు ఇంచార్జి రవీందర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత



**భూపాలపల్లి జూన్ 06 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని సుభాస్ కాలనీకి చెందిన సింగరేణి ఎస్ ఎన్ పిసి కార్మికుడు నెరుపటి మొగిలి గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం భూపాలపల్లి సింగరేణి ఎస్ ఎన్ పి సి డిపార్ట్మెంట్ కార్మికులు మొగిలి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం 83 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలోసెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ రావు, సీనియర్ ఇన్స్పెక్టర్ జంగా లక్ష్మీరాజ్యం, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు ఏపీ పద్మశాలి సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు పద్మశాలి నాగేంద్రుడు




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:- ఉమ్మడి జిల్లాలోని ముస్లిం సోదరులకు ఏపీ పద్మశాలి సంఘం పద్మశాలి నాగేంద్రుడు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం , కరుణ , విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందన్నారు.. పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని అల్లా ఆశీస్సులు ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.. ఏపీ పద్మశాలి సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు మరియు యునైటెడ్ జర్నలిస్టు ఫోరం కర్నూలు నగర అధ్యక్షుడు. నాగేంద్రుడు

## ఓటరు నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్‌గా నమోదు చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ స్టేషన్ కు బిఎల్ఓ ప్రభుత్వం తరపున ఉంటారని, రాజకీయ పార్టీల తరపున బిఎల్ఎ ద్వారా అర్హులైన వారితో దరఖాస్తు చేయించి ఓటర్‌గా నమోదు ను చేయించాలని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఎప్పుడైనా ఓటర్ నమోదు చేయించుకోవచ్చని ప్రతినిధులకు తెలియజేశారు. ఆన్ లైన్ ఓటర్ నమోదుకు సంబంధిత ఓటర్ ఫోన్ నెంబర్ కు వన్ టైం పాస్వర్డ్ వస్తుందని, దాని ద్వారా ఓటర్ నమోదు జరుగుతుందని తెలియజేశారు. ఫాం 6, 7, 8 నమోదుకు సైతం రాజకీయ పార్టీల ప్రతినిధులు ద ృష్టి ఉంచుకుని సహకరించాలని కమిషనర్ కోరారు. ప్రతి నెలా ఈ సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ డబ్ల్యూ.ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## బి. లీలా వెంకట శేషాద్రి ,కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాది కార సంస్థ, ఆధ్వర్యంలో

### “ జిల్లా జైలు మరియు మహిళా జైలు తనిఖీ “



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:- బి. లీలా వెంకట శేషాద్రి ,కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాది కార సంస్థ, కర్నూల్ పురుషుల కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారామును తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి “జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్” గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలు లలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా క ృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం మరియు ఖైదీలు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఉన్న ముస్లిం సోదరులకు,వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల ఆరాధ్య గ్రంథం దివ్య ఖురాన్ ప్రకారం సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి మానవాళిని జాగ ృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్ అని, ఎంతో పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ దాన గుణానికి, త్యాగానికి ప్రతీక అని వారు తెలిపారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు కొంత పంచిపెట్టడాన్ని మించిన దాత ృత్వం మరొకటి లేదు అనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిగిస్తుందన్నారు..ముస్లింలు అతి పవిత్రంగా భావించే హజ్ యాత్ర కూడా ప్రారంభం అయ్యే ఈ శుభ దినాలలో ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. ముస్లిం సోదరులు అందరూ వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.



## ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీగా ఉద్యోగావకాశాలు.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్

### ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ఏపీటీపీసీ కార్యాలయాలు ప్రారంభించిన మంత్రి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేసేందుకు అపార అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఆటోనగర్‌లో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ఏపీటీపీసీ కార్యాలయాలను మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ఎంతో కీలకమైందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై ప్రత్యేక ద ృష్టి పెట్టారని తెలిపారు. ఐదేళ్లలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తీసుకురావాలన్న లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అన్ని రంగాల్లోకల్లా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఒక ప్రణాళిక ప్రకారం పెట్టుబడులు తీసుకొచ్చేందుకు క ృషి చేస్తున్నామన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషనల్ కార్పొరేషన్‌ను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా సెట్ చేసుకుంటూ వెళుతున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివ ృద్ధికి క ృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.



## సాధించాలన్న తపన ఉంటే ఏదైనా సాధించవచ్చు

### ప్రతి ఒక్కరికి ఆత్మ విశ్వాసం చాలా ముఖ్యం ...ఎం.పి బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సాధించాలన్న తపన మనలో ఉంటే ఏదైనా సాధించవచ్చని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగరంలోని ఎన్.ఆర్ పేటలోని శ్రీలక్ష్మి స్కూల్ లో పినాక ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆత్మ విశ్వాసం చాలా ముఖ్యమన్నారు... తనకే ఎంపీ టికెట్ వస్తుందని ఆత్మ విశ్వాసం తో నమ్మి టికెట్ కోసం ప్రయత్నించానన్నారు.. ఎంపీ టికెట్ సాధించడంతో పాటు ఎంపీ గా గెలుపొందానన్నారు.. విద్యార్థులు కూడా ఎక్కడా ఆత్మ విశ్వాసం కోల్పోకుండా అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధించాలాన్నారు...ఈ కార్యక్రమంలో కల్లూరు ఎం.ఆర్.ఓ ఆంజనేయులు, శ్రీలక్ష్మి స్కూల్ డైరెక్టర్ దీక్షిత్, పినాక కోర్స్ డైరెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు..



## డిఎస్‌సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో డిఎస్‌సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6 నుండి 30 వ తేదీ వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.. అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, బందోబస్తును పరిశీలించారు. అభ్యర్థులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టంగా బందోబస్తును ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.. జిల్లాకు సంబంధించి మొత్తం 17 సెంటర్ లలో డిఎస్‌సి పరీక్షలు జరుగుతున్నాయని, మొత్తం 55 వేల 177 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు అవుతున్నారని కలెక్టర్ తెలిపారు.. జిల్లా కలెక్టర్ వెంట డిఈఓ శామ్యూల్ పాల్ పాల్గొన్నారు..



## ఎం.పి బస్తిపాటి నాగరాజును కలిసిన ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ మల్లయ్య

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మార్కెట్ యర్డు చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన మల్లయ్య ఎం.పి బస్తిపాటి నాగరాజు ను మర్యాద పూర్వకంగా కలిసారు.. పంచాలింగాల గ్రామంలోని ఎం.పి స్వగ ృహం లో ఆయనను కలిసి మార్కెట్ యర్డు పదవి రావడానికి క ృషి చేసిన ఎం.పి కి మల్లయ్య శాలువాతో సత్కరించి క ృతజ్ఞతలు తెలిపారు .. అనంతరం ఈ నెల 9 వ తేదీన జరిగే తన ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనాలని ఆహ్వానించారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామక ృష? , టిడిపి నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు..



## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లాలోని ముస్లిం సోదరులకు ఎం.పి బస్తిపాటి నాగరాజు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం , కరుణ , విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందన్నారు.. పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలన్న ఎం.పి, అల్లా ఆశీస్సులు ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు...



## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు... దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ బక్రీద్ పండుగ అని, ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని, ఈ సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.%ఎ% జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుందన్నారు.. ఈ సందర్భంగా అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కలెక్టర్ ఆకాక్షించారు.



# యోగ తో సంపూర్ణ ఆరోగ్యం

**యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా వివిధ మండలాలలో యోగా శిక్షణా తరగతులు**

**వైయస్సార్ కడప జిల్లా చీఫ్ బ్యూరో , జూన్ 6 పల్లె వెలుగు** యోగాతో సంపూర? ఆరోగ్యం పొందవచ్చునని యోగా శిక్షకులు పేర్కొన్నారు. శుక్రవారం యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో యోగ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో వివిధ మండలాలు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి.ప్రజలందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన కల్పించారు. యోగాసనాలు వేయటం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. యోగ వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం వెల్లివిరుస్తుందని ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదని యోగా శిక్షకులు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆరుబయట ప్రాంగణాల్లో సూర్య నమస్కారాలు యోగ ఆసనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యోగా శిక్షకులు, ప్రజలు,పాల్గొన్నారు.





## గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో జూన్ 9 సోమవారం పెద్ద ఎత్తున ప్రజా భాగస్వామ్యంతో యోగా ర్యాలీలు నిర్వహించాలి



**యోగ అభ్యాసన ప్రాంగణాల రిజిస్ట్రేషన్స్ వేగవంతం చెయ్యాలి. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 6 పల్లె వెలుగు** యోగాంధ్ర 2025 నిర్వహణపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎం.ఈ.ఓలు, సచివాలయ కార్యదర్శులతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ తేదీ సోమవారం గ్రామ, మండల, డివిజన్ స్థాయిలలో పెద్ద ఎత్తున ప్రజల భాగస్వామ్యంతో యోగ ర్యాలీలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న యోగ పోటీల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలంలో యోగపై నిర్వహించిన వివిధ పోటీలకు సంబంధించిన నాణ్యమైన ఫోటోలు, వీడియోలు వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. యోగ అభ్యాసన ప్రాంగణాల రిజిస్ట్రేషన్ పై మండలాలు వారిగా సమీక్షించి ప్రాంగణాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో రోజువారి యోగాభ్యాసం కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించాలన్నారు. సీనియర్ సిటిజన్స్ 75 సంవత్సరాలు వయసు కలిగిన వారి యోగాభ్యాసన కొరకు మున్సిపల్ పరిధిలో ప్రాంగణాలను ఎంపిక చేసి వారికి తేలికైన యోగాసనాలు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

రిటైర్డ్ ఎంప్లాయిస్, వృద్ధాశ్రమాలు, వాకర్స్ అసోసియేషన్ వారిని కలిసి సీనియర్ సిటిజన్స్ కు యోగాసనాలపై అవగాహన కల్పించి యోగాభ్యాసన కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. జువ్వలపాలెం రోడ్డులోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుండి ప్రారంభమయ్యే ర్యాలీకి సంబంధించి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యోగాంధ్రాకు సంబంధించి అన్ని శాఖల అధికారులు నిర్దేశించిన లక్ష్యాలు సాధనకు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను కోరారు

# 8 జిల్లాలతో ‘విశాఖ ఎకనమిక్ రీజియన్’





**2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఎకానమీ**
**మూలపేట %--% కాకినాడ మధ్య బీచ్ రహదారి అభివృద్ధి**
**మరో ముంబైలా విశాఖను తీర్చిదిద్దేలా ప్రణాళికల అమలు**
**20 లక్షల మందికి ‘వర్క్ ఫ్రమ్ హోమ్’ కార్యాచరణ**
**నీతి ఆయోగ్‌తో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని ఆదేశం**

**అమరావతి, చీఫ్ బ్యూరో జూన్ 6 పల్లె వెలుగు** ‘విశాఖ ఎకనమిక్ రీజియన్’ను ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దాలని... 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల సంపద సృష్టి ఈ రీజియన్ నుంచి జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వచ్చే ఏడేళ్లలో విశాఖను మరో ముంబై నగరంలా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, ఏఎస్ఆర్, మన్యం.. మొత్తం 8 జిల్లాల పరిధిలో ఎకనమిక్ యాక్టివిటీ పెరిగేలా ప్రాజెక్టులు నెలకొల్పాలన్నారు. 8 జిల్లాల్లో వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. 36 వేల చదరపు కిలో మీటర్ల విస్తీర?ం, 15.5 మిలియన్ జనాభా కలిగివున్న విశాఖ రీజియన్‌లో ప్రస్తుతం 49 బిలియన్ డాలర్ల జీడీడీపీ నమోదవుతోందని... 2032 నాటికి 20 నుంచి 24 లక్షల మేర ఉద్యోగాలు పెరిగేందుకు అవకాశం ఉండటంతో ఈ ప్రాంతం రాష్ట్ర పురోగతిలో కీలకం కానుందన్నారు.

**7 గ్రోత్ డ్రైవర్లు గుర్తింపు :** శుక్రవారం సచివాలయంలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ‘విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్’గా అభివృద్ధి చేసే అంశంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. 6 పోర్టులు, 7 మాన్యుఫాక్చరింగ్ నోడ్లు, 17 మేజర్ వ్యవసాయ క్షేత్రాలు, 6 సర్వీస్ హబ్స్, 12 పర్యాటక హబ్స్‌తో విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. దీనిపై నీతి ఆయోగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పోర్టు, ఐటీ, వ్యవసాయం, పర్యాటకం, హెల్త్ కేర్, పట్టణీకరణ, మౌలికవసతుల కల్పన... ఇలా 7 గ్రోత్ డ్రైవర్లుగా రూపొందించిన ప్రణాళికలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం అత్యంత ప్రాధాన్యమైన 41 ప్రాజెక్టులను చేపట్టాల్సి ఉందన్నారు.

**సాకారమైతే ఫలితాలు ఇలా :** విశాఖ ఎకనమిక్ రీజియన్ ప్రణాళికలు అమలు చేయగలిగితే వచ్చే 7 ఏళ్లలో 7.5 లక్షల గృహాలు, 10,000 హోటల్ రూములు, 20 వరకు ఇన్నోవేషన్ సెంటర్లు, 10 కాలేజీలు, 7,000 ఆస్పత్రి బెడ్స్, 20,000 హెక్టార్ల పరిధిలో పరిశ్రమలు, 80 మిలియన్ చదరపు అడుగుల విస్తీర?ంలో కార్యాలయ సముదాయం, 60 మిలియన్ చదరపు అడుగుల విస్తీర?ంలో గోదాములు అదనంగా సమకూరతాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**సముద్ర తీరం %--% సంపద నిలయం :** ‘మూలపేట-విశాఖపట్నం, విశాఖపట్నం-కాకినాడ మధ్య బీచ్ రహదారులు నిర్మిస్తాం. వీటిని జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. సముద్ర తీరం సంపద నిలయం దానిని మరింత వినియోగించుకునేలా చూడాలి. పర్యాటకాన్ని పరిశ్రమగా గుర్తించాం, నూతన పాలసీ పెట్టుబడిదారులకు ఎంతో అనుకూలం. భవిష్యత్ అవసరాల దృష్ట్యా యువతకు నిరంతరాయంగా నైపుణ్య శిక్షణ అందిస్తాం. వర్క్ ఫ్రమ్ హోమ్ - నాలెడ్జ్ ఎకానమి అవుట్ సోర్సింగ్ విధానాలు అవలంభిస్తున్నాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద 20 లక్షల మందికి అవకాశం కల్పించాలని ప్రయత్నిస్తున్నాం.’ అని ముఖ్యమంత్రి అన్నారు.

**సమీక్షలో చర్చించిన మరికొన్ని అంశాలు :** దేశంలోని టాప్ 3 స్టీల్ పరిశ్రమలతో స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దడం... అలాగే పెట్రో కెమికల్స్, గ్యాస్ గ్రిడ్, పోర్టుల అభివృద్ధి, పెట్రోకెమికల్స్-మెడికల్ టెక్, షిప్ బిల్డింగ్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, క్లీన్ టెక్, లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్‌పై దృష్టి పెట్టాలని నిర?యం. వచ్చే 7 ఏళ్లలో ఐటీ రంగంలో కనీసం 4 నుంచి 5 లక్షల ఉద్యోగాల కల్పన జరిగేలా లక్ష్యం. డేటా సెంటర్లు, స్టార్టప్‌లు-ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రస్తుతం కొనసాగుతున్న 4 రైల్వే ప్రాజెక్టులతో పాటు అదనంగా 2032 కల్లా మరో 7 కొత్త రైల్వే ప్రాజెక్టులు పూర్తిచేయడం. మాన్యుఫాక్చరింగ్ నోడ్స్, పోర్టులకు అనుకూలించేలా కొత్తగా 9 రోడ్డు ప్రాజెక్టులు చేపట్టడం. 2028-30 కల్లా 77 కి.మీ. మేర నిర్మించే వైజాగ్ మెట్రో ప్రాజెక్టుపై చర్చించారు.

**ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శం :**
‘1998లో విద్యుత్ సంస్కరణలు దేశంలోనే తొలిసారిగా తీసుకువచ్చాం. 2014లో రెన్యువబుల్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చాం. ఇప్పుడు అదే అత్యంత చవకైన విద్యుత్ ఉత్పత్తికి అవకాశం కల్పించింది. టెక్నాలజీ పరిధి పెరిగింది. దీనిని విద్యుత్ రంగంలో వినియోగించే అదుతేలు సాధించాం. ఇప్పుడు ప్రజలే ఉత్పత్తిదారులు-వినియోగదారులుగా చేసేలా నూతన విధానాలు అమలు చేస్తున్నాం. ఎవరి విద్యుత్ వాళ్లే ఉత్పత్తి చేసుకుంటే విద్యుత్ సరఫరా నష్టాలు అనేవి ఉండవు. ఈవీ వాహనాలకు అందరూ మళ్లితే రవాణా ఖర్చులు కూడా పూర్తిగా తగ్గిపోతాయి. సోలార్, విండ్ పవర్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇందుకుతగ్గ వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఆశయం నెరవేరేందుకు నీతి ఆయోగ్ సహకారం కూడా కోరుతున్నాను.’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా ప్రణాళికలు :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ ట్రాన్సిషన్ రోడ్ మ్యాప్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - నీతి ఆయోగ్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో అవగాహనా ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 27.3 గిగావాట్లుగా ఉంది. రాష్ట్రంలో 2019లో 55.6 బిలియన్ యూనిట్లుగా ఉన్న విద్యుత్ డిమాండ్ 2025 నాటికి 69.7 బి.యూ.కు చేరింది. ఇందులో పరిశ్రమలో రంగంలో 4.8 శాతం, గృహ వినియోగానికి 5.1 శాతం మేర డిమాండ్ పెరిగింది. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 88.6 బి.యూ నుంచి 2035 నాటికి 163.9 బి.యూ. కు చేరుకోనుంది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 2029 నాటికి 78.50 గిగావాట్ల సోలార్ విద్యుత్, 35 గిగావాట్ల విండ్, పంప్డ్ స్టోరేజ్ 22 గిగావాట్లు, గ్రీన్ హైడ్రోజన్ 1.50ఎంఎంపీటీఏ, బ్యాటర్ స్టోరేజ్ 25 గిగావాట్లు, ఇథనాల్ 1,500 కెఎల్‌పీడీ, 5,000 ఈవీ చార్జింగ్ స్టేషన్లు, 10,000 టీపీడీ బయో సీఎన్జీ-సీబీజీ లక్ష్యం క్లీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి ఇప్పటిదాకా రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతో 57.7 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యం, సీఎస్ విజయానంద్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మీ మెదడు షార్ప్‌గా ఉండాలా?...

మన మెదడు అత్యంత శక్తివంతమైనది, సున్నితమైనది కూడా. సుమారు 1.3 కిలోల బరువుండే ఈ అవయవం నుంచే మన ఆలోచనలు, జ్ఞాపకాలు రూపుదిద్దుకుంటాయి. అయితే, మెదడును చురుగ్గా ఉంచుకోవడానికి ఎప్పుడూ కొత్త విషయాలు నేర్చుకోవడం లేదా ఒత్తిడికి గురిచేయడం మాత్రమే మార్గం కాదు. కొన్ని అనవసరమైన పనులకు దూరంగా ఉండటం కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. యూనివర్సిటీ ఆఫ్ మిచిగాన్‌కు చెందిన న్యూరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ బైబింగ్ చెన్, మెదడు ఆరోగ్యం విషయంలో తాను కొన్ని విషయాలకు దూరంగా ఉంటానని, వాటిని ఇతరులు కూడా తెలుసుకోవాలని ‘సీఎన్‌బీసీ మేక్ ఇట్’ కు వివరించారు. రోజువారీ జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మెదడు దృఢత్వంపై సానుకూల ప్రభావం చూపవచ్చని ఆయన తెలిపారు.

**జీపీఎస్‌పై అతిగా ఆధారపడవద్దు** డాక్టర్ చెన్ వీలైనంత వరకు జీపీఎస్ వాడకాన్ని తగ్గిస్తానని చెబుతున్నారు. లండన్ టాక్సీ డ్రైవర్లపై జరిపిన ఒక ముఖ్యమైన అధ్యయనంలో, నిరంతరం దారులను గుర్తుపెట్టుకోవడం వల్ల వారి మెదడులోని జ్ఞాపకశక్తికి కీలకమైన ‘హిప్పోక్యాంపస్’ భాగం ఇతరుల కంటే పెద్దదిగా, చురుగ్గా ఉన్నట్లు తేలింది. అదేవిధంగా, ప్రాదేశిక అవగాహన ఎక్కువగా ఉపయోగించే అంబులెన్స్ డ్రైవర్ల వంటి వృత్తులలో ఉన్నవారికి అల్జీమర్స్

## నగరంలో ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను, బండ్లను తొలగించండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 6 పల్లె వెలుగు** నగరంలోని ఫుట్ పాత్ లపై అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన షాపులను, బండ్లను తొలగించి పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని 36 వ వార్డులోని గిరిపురం, రాజన్న పార్కు రామచంద్ర పుష్కరిణీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో పాదచారులకు ఇబ్బందికరంగా ఫుట్ పాత్ లపై దుకాణాలు, బండ్లు పెట్టి వ్యాపారాలు చేయడంతో పాదచారులకు ఇబ్బందికరంగా మారిందనే పిర్యాదులు ఎక్కువయ్యాయని అన్నారు. ప్లానింగ్ అధికారులు నగరంలోని ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను, బండ్లను తొలగించాలని అన్నారు. ఎవరైనా ఫుట్ పాత్ లు ఆక్రమించి షాపులు పెడితే అపరాధ రుసుములు విధించాలని అధికారులను ఆదేశించారు. రాజన్న పార్కులో పాడైన ఆట వస్తువులను మరమ్మత్తులు చేయాలని, పెయింటింగ్స్ వేయించి శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట తుడా ఈ.ఈ. రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు వెంకట ప్రసాద్, మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.



## పి.జి.ఆర్.ఎస్. సమస్యలు వెంటనే పరిష్కరించండి.

**ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**



**తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 6 పల్లె వెలుగు** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం తుడా టవర్స్ పనుల పురోగతిని ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం తుడా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన వినతుల పరిష్కారం, తదితర అంశాలపై ఆయా విభాగాల అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తున్నారని, వెంటనే పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాల్లో ఎక్కువ పెండింగ్ ఉంటున్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బంది పై చర్యలు తప్పవని హెచ్చరించారు. తుడా టవర్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నాణ్యతతో పనులు చేయాలని అన్నారు. అధికారులు అందరూ సమన్వయం చేసుకుని పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృషా?రెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవికుమారి, తదితరులు ఉన్నారు.



## భారత్‌లో ఎలాన్ మస్క్ స్టార్‌లింక్‌కు లైసెన్స్!

ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవల సంస్థ స్టార్‌లింక్‌కు భారతదేశంలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు అనుమతి లభించింది. దేశంలో శాటిలైట్ కమ్యూనికేషన్ (శాట్‌కామ్) సేవలను అందించేందుకు అవసరమైన లైసెన్స్‌ను స్టార్‌లింక్‌కు భారత టెలికాం విభాగం (డీఓటీ) జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పీటీఐ) శుక్రవారం వెల్లడించింది. ఈ లైసెన్స్ మంజూరుతో, భారతదేశంలో శాట్‌కామ్ సేవలు అందించేందుకు అనుమతి పొందిన మూడో ప్రైవేటు సంస్థగా స్టార్‌లింక్ నిలిచింది. ఇప్పటికే భారతీ ఎయిర్‌టెల్‌కు చెందిన వన్‌వెబ్, రిలయన్స్ జియోకు చెందిన జియో శాటిలైట్ కమ్యూనికేషన్స్ ఈ తరహా లైసెన్స్‌లను కలిగి ఉన్నాయి.

# శ్రీ నంది జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారాలు.


S. Md. AKHIL - Sr. MPC


P. MEGHANA - Sr.MPC EM


SUHANA BEGUM - Sr.


M .NAVEEN - Sr.MPC EM

**ప్రతిభ పురస్కారాలకు ఎంపికైన విద్యార్థులు అభినందించిన చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్.**

నందికొట్కూర్ జూన్ 6(పల్లె వెలుగు ) పట్టణంలోనే స్థానిక శ్రీ నంది జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభ పురస్కారాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంటర్లో అధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎస్ ఎం డి అఖిల్, ఎస్ సుహనా బేగం, పి మేఘన, ఎం నవీన్ లు రాష్ట్రస్థాయి ప్రతిభ పురస్కారాలకు ఎంపిక కావడం అభినందనీయమని , అధ్యాపక బ ృందంతో కలిసి వారు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీధర్, ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్ మాట్లాడుతూ తమ కళాశాల నందు ఉత్తమ క్రమశిక్షణ, నాణ్యమైన విద్యాబోధన నిషా?తులైన అధ్యాపక చే తగిన ప్రణాళికలతో విద్యార్థులను ఉత్తమ ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తే తాము అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శంకర్రావు, రమణ, శివశంకర్, కోటి వెంకటేశ్వర్లు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయమే కాకుండా పసుపు పోషణ ఉద్యానవన పంటల తో అధిక లాభాలు పొందవచ్చు.

**హెడ్ ధనలక్ష్మి. కె.వి.కె. ప్రధాన శాస్త్రవేత్త**

నందికొట్కూరు జూన్ 6(పల్లె వెలుగు ) వ్యవసాయం చేసే రైతులు వ్యవసాయమే కాకుండా పశుపోషణ, ఉద్యానవన పంటలపై శ్రద్ధ కనబరిస్తే వాటిని వ్యాపారంగా మార్చుకునే అధిక లాభాలు పొందవచ్చునని శాస్త్రవేత్తలు కెవికె, హెడ్ ధనలక్ష్మి రైతులకు సూచించారు. శుక్రవారం పగిడ్యాల మండల పరిధిలోని సంకిరేణిపల్లె గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి కుమార్, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్త క ృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లి ఆధ్వర్యంలో వికసిత క ృషి సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాన శాస్త్రవేత్తలైన కె వి కె, హెడ్ ధనలక్ష్మి పాల్గొని ఖరీఫ్ ముందు చేపట్టవలసిన సన్నదా కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. భూసార ఆధారిత ఎరువుల యజమాన్యం, విత్తన శుద్ధి, పంట మార్పిడి మరియు, అంతర్ పంటల విధానాలపై పాటించవలసిన పద్ధతుల పైన రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మొక్కజొన్న కంది వరి పంటల్లో సస్యరక్షణ చర్యలైన విత్తన శుద్ధి, తెగుళ్లు, మరియు పురుగు మందుల యాజమాన్య పద్ధతుల పైన అవగాహన కల్పిస్తూ మెలకువలను రైతులు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



# మొత్తానికి మోటార్ బిగించారు

**ఎంపీడీవో ఆదేశించిన 40 రోజులకు మోటార్ బిగించిన పంచాయతీ వారు ఎంపీడీవో, ఈ ఓ పి ఆర్ డి లకు కృతజ్ఞతలు తెలియజేసిన స్కూల్ పిల్లలు మరియు తల్లిదండ్రులు**



దువ్వూరు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 6 మండల పరిధిలోని నీలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా గల బోరు మోటారు 40 రోజుల క్రితం స్కూల్ సెలవులు ఇచ్చిన వెంటనే రిపేరు రావడం జరిగింది. ఈ విషయాన్ని స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ముడుమాల శివశంకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ద ృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కానీ తను బోరు తన పరిధిలోకి రాదని స్కూల్ పరిధిలోకి వస్తుందని తమకు సంబంధం లేదని తెలియజేసిన తర్వాత ఎంపీడీవో రామక ృష? ద ృష్టికి తీసుకువెళ్ళడంతో సదరు మోటర్ ను వెంటనే రిపేరు చేసి బిగించాలని పంచాయతీ వారిని ఆదేశించడం జరిగింది. తర్వాత ఎంపీడీవో సెలవు పై వెళ్లడంతో ఆ విషయం మూలన పడింది. మొత్తానికి 40 రోజుల తర్వాత శుక్రవారం మోటార్ రిపేర్ చేసి బిగించడం జరిగింది. ఏదేమైనా స్కూలు తెరిచే సమయానికి మోటార్ రిపేర్ కావడంతో స్కూలు పిల్లలు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీడీవో రామక ృష?య్య ఈవోపీఆర్డీ హరిక ృష? యాదవ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ లకు క ృతజ్ఞతలు తెలియజేశారు. మోటార్ బిగింపు కార్యక్రమంలో సర్పంచ్ రామయ్య,స్కూల్ చైర్మన్ ముడుమాల శివశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# 4 వేల ఎకరాల భూములను భారత్ సిందూర్ పారిశ్రామిక వాడగా పేరు పెట్టండి

**ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీలను, మహిళా సంఘాలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించాలి కలమందలపాడు చెరువుకు ఒక టి.ఎం.సి. నీటిని నింపాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి**



మిడుతూరు జూన్-6 పల్లె వెలుగు %నందికొట్కూరు నియోజకవర్గం, మిడుతూరు మండలంలో ఉన్న 4 వేల ఎకరాల భూములలోని ఖనిజ సంపదను రాష్ట్ర ప్రభుత్వం భారత్ సింధూర్ పారిశ్రామిక వాడగా నామకరణం చేయాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే లబ్బివెంకటస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మిడుతూరులోనీ, మండల నాయకులు నాగిరెడ్డి స్వగ ృహంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఖనిజ సంపద, కలమందలపాడు చెరువుకు ఒక టి.ఎం.సి. నీటిని నింపాలనే డిమాండ్లతో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బీ. వెంకటస్వామి మాట్లాడుతూ మండలంలోని, పై పాలెం, నాగలూటి, కడుమూరు, మాసపేట గ్రామాల పరధిలో ఖనిజసంపద కలిగిన 4 వేల ఎకరాల భూములను 2009 - 14 మధ్య కాలంలో ఏపీఐఐసి ద్వారా సర్వే చేయడం జరిగిందని, ఈ భూములను బడా కంపెనీ లకు దారదత్తం చేయడం భావ్యం కాదని లబ్బి.వెంకటస్వామి అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎం.ఎస్. ఎం.ఈ పథకం క్రింద నియోజకవర్గంకు ఒక పారిశ్రామిక వాడగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ప్రకటించిన విషయం గుర్తు చేశారు. ఆ నేపథ్యంలో నందికొట్కూరు నియోజకవర్గం, మిడుతూరు మండలంలోని, 4 వేల ఎకరాల భూములను కూడా పారిశ్రామిక వాడగా గుర్తించి, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల, ఏసి సిహెచ్ ఈ సంఘాలలో అర్హులైన ఈ నియోజకవర్గం యువతి, యువకులను పారిశ్రామికవేత్తలు రాణించేలా చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకట స్వామి కోరారు. కలమందలపాడు చెరువును హెచ్.ఎన్. ఎస్. ఎస్. కాలువ నీటితో నింపాలి :మిడుతూరు మండలంలోని, కలమందలపాడు చెరువుకు హెచ్.ఎన్.ఎస్. ఎస్. కాలువ ద్వారా సాగునీటితో నింపాలని రాష్ట్రప్రభుత్వం ను ఆయన కోరారు. నందికొట్కూరు నియోజకవర్గం నుండి అనంతపురం జిల్లా, సత్యసాయి జిల్లా, చిత్తూరు జిల్లాలోని, కుప్పం నియోజకవర్గం వరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ నీరు వెళ్తుందని, ప్రారంభంలోనే ఉన్న కలమందలపాడు చెరువుకు ఒక టీఎంసి ల నీరు అందిస్తే ఈ చెరువు క్రింద 20 వేల ఎకరాలు సస్య శ్యామలంగా పంటలు పండుతాయని, తద్వారా రైతులు సంతోషంగా ఉంటారని అయన తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి రైతులు, గ్రామ సర్పంచ్ లతో పాటు తహసీల్దార్ శ్రీనివాసులు ను కలిసి కరపత్రాలు అందించి, ఈ ప్రాంతంలో 4 వేల ఎకరాల్లో భారత్ సిందూర్ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో మండల స్థాయి పెద్దలు నాగిరెడ్డి, జలకనూరు ఎంపిటిసి హరిసర్వోత్తమ రెడ్డి, తలముడిపి సర్పంచ్ వెంకటేశ్వర్లు, కడుమూరు సర్పంచ్ జీవరత్నం, మిడుతూరు గ్రామ నాయకులు బక్కన తదితరులు పాల్గొన్నారు.

## నిరాధారమైన ఆరోపణలను వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి




ఏలూరు చీఫ్ బ్యూరో , జూన్, 6: పల్లె వెలుగు ప్రభుత్వ అధికారుల విశ్వసనీయతను దెబ్బతీసే విధంగా ధ ృవీకరించని, నిరాధారమైన ఆరోపణలను వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. నిరాధారమైన ఆరోపణలను వ్యాప్తి చేసే వ్యక్తులుగాని, మీడియా ప్రతినిధులు, ఇతర సమూహాలు ఎవరైనా గాని చట్టపరమైనచర్యలనుఎదుర్కోవలసి వస్తుం దన్నారు. ఒక వార్తను గాని, విషయాన్నీ గాని ప్రసారం చేసే సమయంలో జర్నలిజంలో ప్రాధమిక సూత్రమైన స్పష్టమైన, నిర్ధారించబడిన, ధ ృవీకరించబడిన సమాచారాన్ని ముందుగా కలిగి ఉండాలని, అటువంటి సమాచారాన్ని ప్రసారం చేసే, వ్యాప్తి చేసే సమయంలో సంబంధిత వ్యక్తులు, వ్యవస్థల నుండి వివరణ తీసుకోవలసి ఉంటుందన్నారు. వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో ఆధారం లేని సమాచారంతో నిరాధారమైన వార్తలను, విషయాలను ప్రసారం, వ్యాప్తి చేయడం మూలంగా ప్రజా, వ ృత్తిపరమైన వర్గాలలో వారి ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందని, దీని కారణంగా వారు తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కుంటారన్నారు. ఎవరిదైనా ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నించడంలో భాగంగా ఎవరైనా ధ ృవీకరణ కాని, నిరాధారమైన ఆరోపణలు ప్రసారం చేయడం, వ్యాప్తి చేయడం చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరించారు.

## ఈనెల 9వ తేదీన జిల్లా అంతటా యోగాంధ్ర పై ర్యాలీ లు

**పెద్దఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి- అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాలు**



ఏలూరు, చీఫ్ బ్యూరో జూన్, 6 పల్లె వెలుగు ఏలూరు జిల్లావ్యాప్తంగా ఈనెల 9వ తేదీన యోగాంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రజలందరూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈనెల 9వ తేదీన జిల్లాలోని ప్రతీ గ్రామం, మండల కేంద్రంలో, పట్టణాలు, నగరాలలో భారీ ర్యాలీ లు నిర్వహించాలన్నారు. యోగా సాధనపై ఆసక్తి కలిగిన ప్రజలను యోగా యాప్ లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, యాప్ లో నమోదైనవారికి శిక్షకుల ద్వారా యోగా సాధనలో శిక్షణ అందించాలన్నారు. ర్యాలీ లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, యోగా సాధనతో కలిగే శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలు తెలియజేసి, ప్రతీ ఒక్కరూ యోగ శిక్షణ తీసుకుని, ఇంటివద్ద సాధన చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఎండ తీవ్రత ద ృష్ట్యా, ర్యాలీ లను ఉదయం 7 గంటలకు నిర్వహించాలని, ర్యాలీ లో పాల్గొనే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, వంటివి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## కౌమార దశలో జాగ్రత్తలు పాటించాలి.. డిసిపిఓ స్వప్నప్రియదర్శిని




ఆళ్లగడ్డ(చాగలమర్రి,) ప్రతినిధి జూన్ 6 కౌమారం బాల బాలికలు, విద్యతోపాటు శారీరక పరిపుష్టి, మానసిక వికాసం, క్రీడలకు ప్రాధాన్యతనిచ్చి కిశోర వికాసానికి జాగ్రత్తలు పాటించాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం చాగలమర్రి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ చాగలమర్రి మండలం సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కిశోర వికాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌమార బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని మాట్లాడుతూ 11 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు బాల బాలికలు క్రీడలపై ఆసక్తి కలిగి ఉండాలన్నారు. క్రీడల ద్వారా శారీరక ద ృఢత్వం, మానసిక పరిపుష్టి , ప్రతి పనిలో చురుకుగా ఉంటారన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. తల్లిదండ్రులు, కిషోర్ బాల బాలికలకు క్రీడలు, వ్యాయామం చేయుటకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సురేష్ బాబు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ గార్లట్, మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రసన్న, ఆరోగ్య కార్యకర్తలు హసీనా, అంగన్వాడి టీచర్లు చంద్రకళ, హసీనా, వహీదా, మై మూన్, కాకి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# తరలిపోతున్న సంపద.

**రెవెన్యూ ఆదాయానికి కోటికి పైగా గండి**

**జల వనరుల శాఖ ఆదేశించినప్పటికీ స్పందించని రెవెన్యూ, పోలీస్ శాఖలు.:- సర్పంచ్ జింకల నాగన్న**

శిరివెళ్ల : మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో గల రంగరాజు చెరువు లో అక్రమ మట్టి తవ్వకాల గురించి జల వనరుల శాఖ జిల్లా ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ జింకల నాగన్న పేర్కొన్నారు. అయితే జల వనరుల శాఖ ఉన్నతాధికారి స్పందించి అక్రమ మట్టి తవ్వకాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ మరియు పోలీసు శాఖ వెంటనే స్పందించి బోయలకుంట్ల గ్రామంలోని రంగరాజు చెరువు మట్టి సంపద తరలిపోకుండా జెసిబిలు టిప్పర్లు ట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అయితే జలవనుల శాఖ ఆదేశాలను రెవెన్యూ మరియు పోలీస్ శాఖలు పాటించకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల మట్టి తవ్వకాలు యదేఛగా కొనసాగుతున్నాయని సర్పంచ్ జింకల నాగన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలు జరిపిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కోటి రూపాయలకు పైగా కొల్లగొట్టిన మట్టి తవ్వకాలకు పాల్పడిన కారణంగా ఆర్ఆర్ యాక్ట్ రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించాలని టిప్పర్లు జెసిబి లు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవాలని సర్పంచ్ జింకల నాగన్న జిల్లా ఉన్నతాధికారులను కోరారు.



# తప్పు చేస్తే సొంత పార్టీ నేతలైనా ఉపేక్షించేది లేదు..

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వెల్లడి

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 6 పల్లె వెలుగు** స్వంత పార్టీ నేతలైనప్పటికీ తప్పు చేస్తే ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ లోని తమ కార్యాలయంలో శుక్రవారం తమ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వైయస్ఆర్ సీపీ నాయకులు గత రెండు రోజుల క్రితం వెన్నుపోటు దినం పేరిట కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఇది ఎందుకోసం చేశారో... ఏ ప్రయోజనం ఆశించి చేశారో తమకు అర్థం కావడం లేదన్నారు. ఎవరు ఎవరికి వెన్నుపోటు పొడిచారో కూడా తెలియడం లేదన్నారు. లేక వైసీపీ పార్టీని ప్రజలు ఓడించారన్న బాధతో ఈ వెన్నుపోటు కార్యక్రమం చేశారో సరైన క్లారిటీ లేదన్నారు. వైసిపి 2019 లో అధికారంలోకి వచ్చేముందు మద్యపాన నిషేధం చేస్తామని గెలిచి.. మద్యం రేట్లు పెంచి ప్రజలకు వెన్నుపోటు పొడిచిన విషయం మీకు ఇంకా గుర్తుకు రాలేదా అంటూ ఆమె ప్రశ్నించారు. అలాగే స్వంత బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యకు గురైతే ఆ కుటుంబానికి న్యాయం చేయకుండా వెన్నుపోటు పొడిచింది ఎవరో ప్రజలకు తెలియదా అంటూ ప్రశ్నించారు. అలాగే సొంత చెల్లెలు వైయస్ షర్మిల ఎన్నికలకు ముందు ఆమెను రాష్ట్రమంతా తిప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న పదవి కూడా ఇవ్వకుండా చెల్లెలును కూడా వెన్నుపోటు పొడిచింది ఎవరో చెప్పాలన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే వెన్నుపోట్ల చరిత్ర వైసీపీ పార్టీకి మాత్రమే ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఈ వెన్నుపోట్లను చూసి తట్టుకోలేకనే ప్రజలు వారికి సరైన బుద్ధి చెప్పి కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

**చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతుంది..**

**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ** దొర్నిపాడు మండలం అర్జునపురం గ్రామంలో గత రెండు రోజుల క్రితం ఒక మహిళపై జరిగిన ఘటన టీడీపీ పార్టీకి ఏమాత్రం సంబంధించిన విషయం కాదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఇది కేవలం ఆయా కుటుంబాలకు సంబంధించిన వ్యక్తిగత విషయమని అన్నారు. ఈ కేసుకు సంబంధించి బాధిత మహిళతో కూడా తాను ఈరోజు



మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో నిందితులు తమ పార్టీ వారైనా సరే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాము డిఎస్పి ని కూడా కోరడం జరిగిందన్నారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు వ్యక్తులు అరెస్టు కావడం జరిగిందని.. మిగిలిన వారిని కూడా ఈరోజు సాయంత్రం లోపు అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వివరించారు.

# బుడమేరు వరద నివారణ పనులను వేగవంతం చేయండి





**- అధికారులూ నిరంతరం పర్యవేక్షించండి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 6 పల్లె వెలుగు** గత అనుభవాలను ద ృష్టిలో పెట్టుకొని, వర్షాకాలం నేపథ్యంలో బుడమేరు వరద శాశ్వత నివారణకు సంబంధించి చేపట్టిన ఫ్లడ్ డ్యామేజ్ రెస్టోరేషన్ (ఎఫ్‌డీఆర్), ఇతర పనులను యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ జి.కొండూరు మండలం వెలగలేరు వద్ద రెగ్యులేటరీ, బుడమేరు దానికి సంబంధించిన పులివాగు, బుడమేరు డైవర్షన్ ఛానల్ ప్రాంతంలో అధికారులతో కలిసి పర్యటించారు. ఇప్పటికే చేపట్టిన పనులు, వాటిలో పురోగతి, ఇంకా అవసరమైన సమయంతో పాటు క్యాచ్ మెంట్ ఏరియా, గండ్లు పడిన ప్రాంతాలు తదితరాలకు సంబంధించి మ్యాపులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. బుడమేరు వరదలకు శాశ్వత పరిష్కారంగా ఏజెన్సీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించి, వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశాలిచ్చారు. రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అదనపు మెషినరీ, సిబ్బందిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. రోజువారీ వర్క్ షెడ్యూల్ ప్రకారం పనుల పూర్తికి క ృషిచేయాలని, నిరంతరం పనుల పరోగతిని సమీక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.మోహన్‌రావు, విజయవాడ స్పెషల్ డివిజన్ ఈఈ పి.గంగయ్య తదితరులుపాల్గొన్నారు.

# హోరా హోరీగా జరుగుతున్న బీచ్ కబడ్డీ పోటీలు





## రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం చీఫ్ బ్యూరో జూన్ 6 పల్లె వెలుగు** ప్రజల ఆదరణతో చెలరేగి ఆడుతున్న క్రీడాకారులు వాటర్ స్పోర్ట్స్ కు కేంద్రంగా మచిలీపట్నం బీచ్.. కొల్లు రవీంద్ర, రాష్ట్ర గనులు, భూ గర్భవనరులు, ఎక్సైజ్ శాఖ ల మంత్రి వాటర్ స్పోర్ట్స్ కు కేంద్రంగా మచిలీపట్నం బీచ్ మారుతుందని రాష్ట్ర ఘనులు, భూ గర్భవనరులు, ఎక్సైజ్ శాఖ ల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.. మచిలీపట్నం బీచ్ లో శుక్రవారం మంత్రి మాట్లాడుతూ బీచ్ క్రీడలకు మచిలీపట్నం ఎంతో అనువైందని భవిష్యత్తు లో బీచ్ క్రీడలకు హబ్ గా మచిలీపట్నం మారుతుందన్నారు.. ప్రజలు కూడా ఉత్సాహంగా బీచ్ ఫెస్టివల్ లో పాల్గొంటున్నారన్నారు.. మచిలీపట్నంలో ముసులా బీచ్ ఫెస్టివల్ లో భాగంగా రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నిర్వహిస్తున్న 12 వ జాతీయ బీచ్ కబడ్డీ సీనియర్ పురుషులు మరియు మహిళల పోటీలు అంగరంగ వైభవంగా గురువారం రాత్రి 7 గంటలకు మొదలై అర్ధ రాత్రి వరకు జరిగాయి.. ఈ పోటీలకు దేశం నలుమూల నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలు 22 టీమ్ లు, పురుషులు 23 టీములు పాల్గొన్నారు. ఈ పోటీల్లో భాగంగా మొదటి రోజు జరిగిన లీగ్ మ్యాచ్ లలో పాల్గొన్న టీమ్ లు అందులో గెలుపొందిన జట్ల వివరాలు..

సీనియర్స్ మహిళల జట్ల పోటీల వివరాలు... బీహార్ పై ఉత్తరప్రదేశ్ జట్టు 50/5 పాయింట్ల తేడాతో విజయం సాధించింది...

**గోవా పై హర్యానా జట్టు** 49/6 పాయింట్ల తేడాతో విజయం సాధించింది... **ఢిల్లీ పై ఆంధ్రప్రదేశ్ జట్టు** 53/17 పాయింట్ల తేడాతో విజయం సాధించింది... విదర్ేపై హిమాచల్ ప్రదేశ్ జట్టు 60/16 పాయింట్ల తేడాతో విజయం సాధించింది... తెలంగాణ పై వెస్ట్ బెంగాల్ జట్టు 47/46 పాయింట్ల తేడాతో విజయం సాధించింది... పాండిచ్చేరి పై పంజాబ్ జట్టు 52/19 పాయింట్ల తేడాతో విజయం సాధించింది... ఉత్తరాంచల్ పై తమిళనాడు జట్టు 59/55 పాయింట్ల తేడాతో విజయం సాధించింది... కరా?టక పై రాజస్థాన్ జట్టు 55/12 పాయింట్ల తేడాతో విజయం సాధించింది...

**పురుషుల విభాగం జట్ల పోటీల వివరాలు...**

ఒడిస్సా పై కేరళ జట్టు 51/41 పాయింట్ ల తేడాతో విజయం సాధించింది.. విదర్ేపై ఢిల్లీ జట్టు 45/10 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.. చత్తీస్గడ్ పై మహారాష్ట్ర జట్టు 54/18 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.. జార?ండ్ పై హర్యానా జట్టు 55/14 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.. తెలంగాణ పై ఆంధ్రప్రదేశ్ జట్టు 49/22 పాయింట్లు తేడాతో విజయం సాధించింది

కరా?టక పై ఉత్తరాఖండ్ జట్టు 47/26 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.. పాండిచ్చేరి పై ఉత్తర ప్రదేశ్ జట్టు 58/32 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.. మధ్యప్రదేశ్ పై తమిళనాడు జట్టు 48/33 పాయింట్లు తేడాతో విజయం సాధించింది..

# మసుల బీచ్ ఫెస్టివల్లో ప్రత్యేక ఆకర్షణగా ఫుడ్ కోర్ట్, వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన వంటకాల రుచులు

**మచిలీపట్నం చీఫ్ బ్యూరో జూన్ 6 పల్లె వెలుగు**

మసుల బీచ్ ఫెస్టివల్ లో వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన వివిధ రకాలైన ఫుడ్ స్టాల్, ఫుడ్ కోర్టులు, ఫాస్ట్ ఫుడ్స్, బిర్యానీ స్టాల్స్ ఏర్పాటు చేశారు.

ప్రత్యేక స్థాలులో బందరు లడ్డు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బందరు కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన బందరు లడ్డు, బందర్ హల్వా రుచులు ఆస్వాదించేందుకు ప్రత్యేక స్థాలు కేటాయించగా బీచ్ ఫెస్టివల్ కు విచ్చేసిన అశేష జనవాహిని బందరు లడ్డు రుచులు ఆస్వాదిస్తున్నారు. అనకాపల్లి జిల్లాకు చెందిన మాడుగుల హల్వా, గోదావరి జిల్లాలకు చెందిన ప్రత్యేక వంటకాలు స్టాల్స్ ఏర్పాటు చేశారు.

**పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో..** జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఇమిటేషన్ జ్యువెలరీ మైక్రో ప్లేటింగ్ నగలు, ఆభరణాలు, బేవరేజెస్, ఫ్రూట్ పల్ప్, కోసియార్ కాజు వంటి స్టాల్స్ ఏర్పాటుతోపాటు ఏ ఎల్ ఈ ఏపీ ( లేడీ ఎంటర్ప్రైజెస్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ) ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు, లేసుల అమ్మకాలు,

**చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో..** జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలు, ఏర్పాటు చేశారు.

**ఆప్కో వస్త్రాలు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు** విజయ క ృష? మిల్క్ యూనియన్ పాల ఉత్పత్తులు ఉచిత న్యాయ సహాయం గురించి.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్లో ఉచిత న్యాయ సహాయం గురించిన సమాచారంతో పాటు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. డి ఆర్ డి ఎ, మెప్మా




ఆధ్వర్యంలో మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించారు అమ్యూజ్మెంట్ సంబంధించి జైంట్ వీల్ కొలంబస్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది

## చెక్కు నత్తంలో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

### తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చెక్కు నత్తం మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు )** జూన్ 6 : కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ లోని రైతు సేవ కేంద్రంలో శుక్రవారం సబ్సిడీ వేరుశనగ విత్తనాలు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మహేంద్ర బాబు, మండల రైతు అధ్యక్షులు రాజ, పంచాయతీ రైతు అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు తిమ్మప్ప, పార్టీ అధ్యక్షులు బీరప్ప, మునిరత్నం, బూత్ ఇన్చార్జిలు రామప్ప, బాలు, వెంకటాచలం, మాదేశ్, ఎంపీపీ పాఠశాల చైర్మన్ చంద్రబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం స్టేషన్ పోలీస్ సిబ్బంది బదిలీ

**రాజుపాలెం మండలం పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 6** మండల కేంద్రమైన రాజుపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఉన్నత అధికారులు బదిలీ చేశారు ఇక్కడ పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ వి క్రాంతి కుమార్. సి ఉదయ్ భాస్కర్ లను దువ్వూరు పోలీస్ స్టేషన్ కు. బి సుధాకర్ ను ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు గత కొన్నేళ్ళుగా ఇక్కడే పనిచేస్తు బదిలీపై వెళ్లిన పోలీస్ సిబ్బంది పనితీరు బాగున్నదని ప్రజలు అభినందిస్తున్నారు

## త్యాగానికి ప్రతిక బక్రీద్ పండగ.

## మొల్ల రబ్బానీ. మున్సిపల్ వైస్ చైర్మన్.



**నందికొట్కూరు జూన్ 6( పల్లె వెలుగు**

బక్రీద్ లేదా ఈద్ అల్-అధా అనేది ఇస్లాం మతంలో త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ అని ఈ పండుగను ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని బక్రీద్ పండుగను ఈద్ అల్-జుహా అని కూడా అంటారని మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని పేర్కొన్నారు. ఈ పండుగ యొక్క ప్రధాన విశిష్టత పై ఆయన మాట్లాడుతూ ఇది ప్రవక్త ఇబ్రహీం (అబ్రహం) తన కుమారుడు ఇస్మాయిల్‌ను అల్లాహ్ కోసమే బలి ఇవ్వడానికి సిద్ధపడిన త్యాగ స్మరణను గుర్తుచేస్తుందన్నారు. అయితే ఆఖరి క్షణంలో ఆ దేవుడు ఇస్మాయిల్ స్థానంలో గొర్రెపిల్ల ద్వారా ఆ త్యాగాన్ని స్వీకరించాడని వెల్లడిస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో బక్రీద్ పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో కలసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**కడప చీఫ్ బ్యూరో , జూన్ 6 పల్లె వెలుగు** మత సామరస్యానికి ప్రతీక అయిన వైఎస్ఆర్ కడప జిల్లా ప్రజలకు సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు అందాలని, అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదినం అత్యంత భక్తి, ప్రీతికరమైనదని... ముస్లింల ఆరాధ్య గ్రంథం దివ్యఖురాన్ ప్రకారం సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతలనుంచి మానవాళిని జాగ ృత పరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగ దానగుణానికి, త్యాగానికి ప్రతీక అన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## మసులా బీచ్ ఫెస్టివల్లో హెలీ రైడ్స్ ప్రారంభం

**హెలీ రైడ్ తో బీచ్ పరిసరాలను పరిశీలించిన మంత్రి**

**గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర,**



**మచిలీపట్నం చీఫ్ బ్యూరో జూన్ 6 పల్లె వెలుగు** మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ లో జరుగుతున్న మసులా బీచ్ ఫెస్టివల్-2025 లో భాగంగా హెలీ రైడ్స్ ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలసి ప్రారంభించారు. అనంతరం హెలికాప్టర్ లో బీచ్ పరిసర ప్రాంతాలతోపాటు మసులా బీచ్ కి వచ్చే పర్యాటకులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు.. దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద ఈవెంట్ గా గుర్తింపు పొందిన ఈ ఫెస్టివల్ జూన్ 5 నుంచి 8 వ తేదీ ఆదివారం వరకు కొనసాగనుంది.



# వన మహోత్సవాన్ని ప్రణాళికబద్ధంగా విజయవంతం చేయాలి.





## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 6:** జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి అటవీ, డి ఆర్ డి ఓ, నీటిపారుదల, వ్యవసాయం, హార్టికల్చర్, జిల్లా విద్య, మునిసిపల్ %ు% పట్టణ అభివృద్ధి అధికారులు, పోలీసులు, పశుసంవర్ధక, ఆరోగ్యం, వైద్య %ు% కుటుంబం, విద్యుత్తు, గిరిజన సంక్షేమం/ ఐ టి డి ఏ అధికారులతో వన మహోత్సవం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన వాయువు, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా ప్రణాళికబద్ధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అటవీ, నీటిపారుదల శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ పథకం ద్వారా, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ ద్వారా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో దానిమ్మ, బొప్పాయి, నిమ్మ వంటి పండ్లు, ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటాలని తెలిపారు. అటవీ శాఖ సమన్వయంతో భూమి రకాన్ని నిర్ధారించి తదనుగుణంగా అవసరమైన మొక్కలను నాటాలని, ప్రహరీగోడ వెంబడి అలంకరణ మొక్కలు, లోతట్టు ప్రాంతాలలో పెరిగే మొక్కలను గుర్తించి నాటాలని తెలిపారు. . రోడ్ల వెంట అవెన్యూ ప్లాంటేషన్లో భాగంగా రావి, మర్రి, పూలు, పండ్ల మొక్కలకు ప్రాధాన్యతనిస్తూ భూముల సంబంధిత శాఖల సమన్వయంతో ప్రయోజకరమైన మొక్కలను నాటాలని, , అటవీ, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీల వారిగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి పరిరక్షించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యానవన శాఖకు కేటాయించే లక్ష్యాలకు అనుగుణంగా పొలం గట్లపై ఉద్యానవన మొక్కలు నాటడంపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో వైద్య శిబిరం

## వైద్యాధికారి డాక్టర్ బి నరహరి



**ములుగు జిల్లా బ్యూరో:( నంది పత్రిక )జూన్ 06:** ఏటూరు నాగారం మండలం పరిధిలోని రాయ బంధం గ్రామంలో ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు రాయబంధం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ బి నరహరి ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కే వాహనం దాటలేని పరిస్థితిలో నడక మార్గంలో కిలోమీటర్ వరకు కాలినడకన వాగుదాటి, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 29 కుటుంబాల పిల్లలకు మందులు అందజేశారు. అంతేకాకుండా అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు శారీరక మానసిక పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు సలహాలు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సిహెచ్ భాస్కర్, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రథమ సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానం






**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 6 :** ములుగు, జయశంకర్, భూపాలపల్లి రిజియన్ లో గల తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాల ఇంచెర్ల, ములుగు నందు ఇంటర్మీడియట్. ఎంపీసీ. బైపిసి ప్రథమ సంవత్సరములో ప్రవేశం పొందుటకు ఖాళీలు కలవని ఆసక్తి ఉన్న విద్యార్థులు నేరుగా కళాశాలకు వచ్చి ప్రవేశం పొందవచ్చని కళాశాల ప్రధానోపాధ్యాయులు %ూ%. ఝాన్సీరాణి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇతర సమాచారం కొరకు సెల్ నెంబర్ 8333925356, 8919436509 లకు సంప్రదించగలరని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలి.





## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 6:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు పాఠశాల విద్యాశాఖ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు.

**ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి** జి పాణిని, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, ఝాన్సీ, ఉమాదేవి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా రైతు సోదరులకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజ్ఞప్తి

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 6:** ములుగు జిల్లా రైతు సోదరులు వర్షపాతము 65 నుంచి 75. ఎం ఎం. కురిసిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన కోరారు. కొంతమంది రైతు సోదరులు తొందరపడి వర్షపాతం సరిగా నమోదు కాకముందే విత్తనాలు విత్తుతున్నట్టుమా దృష్టికి వచ్చినదని దయచేసి రైతు సోదరులు ఎవరో కూడా తొందరపడి విత్తనాలు వ్యక్తి తదుపరి వర్షపాతం రాక అటు విత్తనాలు బుక్కి పోయే అవకాశం ఉంది గనుక దుఃఖివాన అనగా 65 నుంచి 75 ఎం ఎం వర్షపాతం నమోదైన పిమ్మట మాత్రమే విత్తనాలు విత్తుకోవాల్సిందిగా రైతు సోదరులకు ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# ఉద్యాన పంటల సాగు మరియు రాయితీ పథకాలపై అవగాహన సదస్సు.





**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 6:** ఈరోజు తేదీ 06-06-2025 రోజున అంకన్న గూడెం గ్రామ%శీ% ములుగు మండలంలో జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉద్యాన పంటల సాగు మరియు రాయితీ పథకాలపై గ్రామ రైతులకు అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి డి.సంజీవరావు గారు మాట్లాడుతూ రైతులు వివిధ రకాల పండ్లు కూరగాయలు పంటలు సాగుచేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అదేవిధంగా వివిధ పంటల సాగు విధానం చీడ పీడల యాజమాన్యం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. అదేవిధంగా రైతులు ఇందిర సౌర గిరి జలవికాస పథకము క్రింద ఆయిల్ ఫామ్ మరియు వివిధ రకాల పండ్ల తోటలు రాయితీపై సాగు చేయొచ్చు అని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా ఎం ఐ డి హెచ్ (సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్)లో భాగంగా రైతులు రాయితీపై వివిధ రకాల పండ్ల తోటలు కూరగాయలు సాగు చేసుకోవచ్చని వివరించారు.

50% రాయితీపై మల్చింగ్ రాయితీ ఉంటుందని మరియు పందిరి కూరగాయల సాగు కూడా చేసుకోవచ్చని వివరించారు అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ఎకరానికి 1140/- మొక్కకు 20 రూపాయల చొప్పున కడితే రైతులకు ఎకరానికి 57 ముక్కలు ఇవ్వడం జరుగుతుంది. నాలుగవ సంవత్సరం వరకు ఎకరానికి 4200 రూ. అంతర పంటల సాగు యాజమాన్యం క్రింద ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అలాగే వివిధ రకాల పండ్లు పూలు కూరగాయలు పత్తి సాగు చేసే రైతులకు బిందు మరియు తుంపర సేద్య పరికరాలు ఇవ్వడం జరుగుతుంది. బిందు సేద్య పరికరాలు చిన్న మరియు సన్నకారు రైతులకు 5 ఎకరాలలోపు రైతులకు 90% రాయితీ 5 ఎకరాల పైన రైతులకు 80% రాయితీ ఎస్సీ /ఎస్టీ రైతులకు 100% రాయితీ అని వివరించారు.

రాయితీ పొందదలచిన రైతులు ఉద్యాన అధికారులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ ఉద్యాన విస్తీర? అధికారి రమేష్ , కే ఎన్ బయో సైన్స్ ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు హేమంత్ రెడ్డి,నవీన్ నాయక్, జగదీష్ నాయక్ ,పరీక్షిత్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి దేవేందర్ రెడ్డి, రైతులు వీరయ్య,కనకయ్య,రామయ్య,రమేష్,సాంబాయమ్మ మాణిక్యం,మంగ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్.





**కేసముద్రం, జూన్ 06(పల్లె వెలుగు ):** ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితమై పనిచేస్తుందని మహబూబాబాద్ ఎంఎల్ఏ డా.మురళీ నాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలోని పలు గ్రామాలు, రైతు వేదికలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్ లబ్ధిదారులకు స్వయంగా ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం. ఇక్కడ ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతోంది. ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదలకు ఈ పట్టాలు వారి కలలను సాకారం చేస్తున్నాయన్నారు. తలదాచుకునే చోటు కలిగిన ప్రతి కుటుంబం సమాజంలో గౌరవంతో బతికే అవకాశం పొందుతుందని పేర్కొన్నారు. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి కదిర సురేందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు దసురు నాయక్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, ఎంపీడీవో క్రాంతి, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 6:** టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలోని భాగంగా గ్రామాలలో "వందరోజుల(100) క్యాంపెయిన్ "ను జెండా ఊపి ప్రారంభించారు. తదనంతరం సిబ్బందిని ఉద్దేశించి డిఎంహెచ్వో మాట్లాడుతూ," ప్రతి ఒక్కరిపై దృష్టిబి టీబీ రహిత తెలంగాణకై కృషి" అనే నినాదంతో గ్రామాలలో వైద్య సిబ్బంది ముందుకెళ్లాలని తెలియజేశారు. గ్రామాలలో మొదట పాత టీబీ కేసులు, మద్యపానకు అలవాటైన వ్యక్తులు, మధుమేహము కలిగిన వ్యక్తులు, హెచ్ఐవి తో బాధపడుతున్న వ్యక్తుల వివరాలను సేకరించి వారిలో ప్రతి ఒక్కరికి తెమడ పరీక్షల నిర్వహణకు గ్రామాల వారిగా ప్రణాళికలను తయారు చేసుకొని షెడ్యూల్ ప్రకారము గ్రామాలలో తేమడ పరీక్షలు చేయించాలని సిబ్బందికి తెలిపారు. నిస్సహాయక స్థితిలో ఉన్న వ్యక్తుల వివరాలను సేకరించి వారిని కూడా 108 వాహనాల ద్వారా జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకువెళ్లి ఎక్స్రేలు మరియు సి బి నాట్ పరీక్షల ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో టీబీ నిర్ధారణ చేసి వారికి మందులను పంపిణీ చేయాలని వివరించారు. టీబి నిర్ధారణమైన వ్యక్తులను వివరాలను" టీబీ మిత్ర భాగస్వాములను" చేసి వారికి న్యూట్రీషియన్ కిట్స్ మరియు ఆర్థిక సహాయము అందేటట్లు చూడాలని సిబ్బందికి తెలిపారు. గ్రామాలలో టీబీ పై ఉన్న అపోహలను తొలగించి నిజాలను తెలియజేసే అవగాహన కార్యక్రమాలను ఆరోగ్య సిబ్బంది నిర్వహించాలని తెలిపారు. జిల్లా టీబీ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్. చంద్రకాంత్ మాట్లాడుతూ, టిబి ని తొందరగా గుర్తించి వారికి మందులు పంపిణీ చేసి చికిత్సను అందించినట్లయితే టీబి వ్యాప్తిని అరికట్టవచ్చునని వివరించారు. గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గ్రామాలలోని పోషకాహార లోపము ఉన్న వ్యక్తులను, హెచ్ఐవి తో బాధపడుతున్న వ్యక్తులను ,వ్యాధి నిరోధకత తక్కువగా వ్యక్తులందరికీ తెమడ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు టీబి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సమ్మయ్య , చంద్రమౌళి, రాజు ల్యాబ్ టెక్నీషియన్ మరియు టీబీ ప్రోగ్రాం సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క ఇలాకా లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిధులు కరువు..

**ఏసీలు ఫ్యాన్లు పనిచేయక దోమలు కుడుతున్నాయని భయపడుతున్న గర్భిణీస్త్రీలు...**

**ఇంటి దగ్గర నుంచి టేబుల్ ఫ్యాన్లు తెచ్చుకుంటున్నామని వాపోతున్న గరిణీ స్త్రీల కుటుంబ సభ్యులు....**

**నిధులు లేవని గర్భిణీలు ఉంటున్న గదిలో పనిచేయని ఫ్యాన్లు ఏసీలు..**

**గర్భిణీ స్త్రీల కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని ఏరియా ఆస్పత్రి సూపర్డెంట్....**

**ప్రభుత్వ ఆసుపత్రిలో నిధులు లేవు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి. అంటూ ఏరియా సూపర్డెంట్ సమాధానం...**

**ఫ్యాన్లు, ఏసీలు,పనిచేయడం లేదు, అని ఏరియా సూపర్డెంట్ ఫోన్ చేస్తే అయితే ఏంది. మీరు చెప్తే మేము వినాలా! అంటూ నిర్లక్ష్యం పు సమాధానం...**




**ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంత నిర్లక్ష్యమా. బాధ్యులైన ప్రభుత్వ ఏరియా సూపర్డెంట్ పై కఠిన చర్యలు తీసుకోవాలి...**

**ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము కొమ్ము రమేష్ రెడ్డి ..**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 06: ములుగు జిల్లాలలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గత కొన్ని రోజుల నుంచి గరిణీలు ఉంటున్న గదిలో ఫ్యాన్లు ఏసీలు పనిచేయడం లేదని దోమలు కుడుతున్నాయని గరిణీ స్త్రీలు వాపోతున్నారు. మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇంత నిర్లక్ష్యం ఏమిటని గరిణీ స్త్రీల కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గరిణీ స్త్రీలు ఉంటున్న వార్డులో ఈరోజు ములుగు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి ఆసుపత్రిని సందర్శించి సూపర్డెంట్ గారితో ఫోన్లో మాట్లాడుతుండగా ఆస్పత్రుల్లో నిధులు లేవు. రాజకీయ నాయకులు చెప్పుతే వినాలా!మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇస్తూ అయితే ఏంది ఫ్యాన్లు ఏసీలు పనిచేయవు. మీరు చెప్తే మేము వినాలా అంటూ సమాధానం చెప్పి ఫోన్ కట్ చేశాడు. ఏసీలు పనిచేయకపోవడంతో దోమలు కుడుతున్నాయని గరిణీ స్త్రీలు ఇంటి దగ్గర నుండి టేబుల్ ఫ్యాన్ తెచ్చుకుంటున్నామని, ఇంత పెద్ద ఆసుపత్రిలో నిధులు లేకపోవడం దుర్మార్గమైన చర్య అని సానికొమ్ము రమేష్ రెడ్డి అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి గారు, వాంకుడోత్ రాందాస్ గారు, పాడియా చంటి గారు, సునావత్ రాజశేఖర్ గారు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ.

**గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు.**



కేసముద్రం, జూన్ 06(పల్లె వెలుగు ): కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన నరేటి సురాంబ-కొమురయ్య గౌడ్ ల కుమారుడు సాయి కుమార్ గౌడ్ వివాహం పెళ్లి కుమార్తె సాత్వికతో మహబూబాబాద్ లోని పిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ, గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న, మాజీ సర్పంచ్ ముధిగిరి సాంబయ్య, గొర్రె వెంకన్న గౌడ్, బీసీ నాయకులు వెంకన్న గౌడ్, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.



# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన.

**ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న డా.భూక్య మురళీ నాయక్.**

కేసముద్రం, జూన్ 06 పల్లె వెలుగు ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. కేసముద్రం మండలంలో బేరువాడ, బోడమంచ్య తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, డిజిటల్ విద్యాబోధన, స్కూల్ యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, అటల్ టింకరింగ్ ల్యాబ్ వంటి అత్యాధునికమైన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. కావున గ్రామాలలో ఉన్న పేద ప్రజల పిల్లలకి నాణ్యమైన విద్యను అందించడానికి వసతి గ ృహాల్లో డైట్ చార్జీలు పెంచి వారికి అన్ని విధాలుగా ఆదుకుంటూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## ఉప్పరపల్లి లో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన స్ట్రీట్ కాస్ సంస్థ.



కేసముద్రం, జూన్ 06(పల్లె వెలుగు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం స్ట్రీట్ కాస్ సంస్థ ప్రతినిధులు కటికనెని నిహాల్ కృష? (చీఫ్ అడ్వైసర్ స్ట్రీట్ కాస్), ధ్రువ్ నారాయణ్ (చీఫ్ మెంటార్), సుజిత, జయంత్, విష? లు వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఉప్పరపల్లి గ్రామంలో మంచి నీటి సమస్య ఉందని సమాచారం తెలుసుకుని సంస్థ స్ట్రీట్ కాస్ ద్వారా దాదాపుగా రూ. 1 లక్ష 50 వేల విలువైన మంచి నీటి శుద్ధికరణ పరికరాలని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ వాటర్ ప్లాంట్ కమిటీ బాధ్యులు సంకు శ్రీనివాస్ రెడ్డి, షాగంటి రాములు, కంది వెంకన్న, పబ్బతి నారాయణమ్మ, జోగు యాదమ్మ, గ్రామ మాజీ సర్పంచ్ మహేశ్వర చారి, మాజీ ఉప సర్పంచ్ ఏర్పుల యాకయ్య, గ్రామ పెద్దలు అఖిల పక్షం నాయకులు పాల్గొన్నారు.



# ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అమోఘమైన పథకం,

**రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు.**

**ఎన్ హెచ్ ఆర్ సి. గ్రేటర్ హైదరాబాద్ సంయుక్త కార్యదర్శి తిరునగరి లావణ్య**

బాలానగర్ (హైదరాబాద్): (పల్లె వెలుగు ) జూన్ 06: ప్రభుత్వం నుండి నేరుగా మహిళలకు అందే పథకం ఏదైనా ఉందని అడిగితే అది కేవలం ఉచిత బస్సు ప్రయాణ పథకం మాత్రమేనని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) గ్రేటర్ హైదరాబాద్ సంయుక్త కార్యదర్శి తిరునగరి లావణ్య అభిప్రాయపడ్డారు. నిష్పక్షపాతంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న గౌరవమైన పథకం అని ఇందులో ఎలాంటి బేషజాలు ఉండకూడదని ఆమె అన్నారు. బస్సు ప్రయాణంలో ఇబ్బందులు ఉంటాయని, మహాలక్ష్మి పథకం లేనపుడు కూడా ఉన్నాయని ఆమె అన్నారు. రోజు బస్సుల్లో ప్రయాణం చేసే వాళ్ళు మహాలక్ష్మి పథకం ముందు వెనుక ఉన్నారని ఆమె గుర్తు చేశారు. ఉచితం అని అందరూ బస్సుల్లో చేయడం లేదని ఇతర వాహనాల్లో కూడా ప్రయాణం చేస్తున్నారని ఆమె తెలిపారు. అంతే గానీ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం పెట్టిన పథకాలను అగౌరవపరచకుండా , మన హక్కుగా భావించి అవసరాల నిమిత్తం మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. కేవలం మహిళలకు సంబంధించిన ఉచిత బస్సు పథకం మాత్రమే రద్దు చేయాలనీ కొంతమంది కోరుకోవడం తగదని ఆమె అన్నారు. మహిళల కోసం పెట్టిన పథకాలను కొంతమంది సాటి మహిళలలే విమర్శించడం ఒక బాధ్యత గల పౌరురాలిగా తీవ్రంగా ఖండిస్తున్నాని ఆమె తెలిపారు. అనేక వ్యయ ప్రయాసలకోర్చి మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర?యాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా మేధావులు, విద్యావంతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన.

**అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శిరీష**



కేసముద్రం, జూన్ 06( పల్లె వెలుగు కేసముద్రం మండలంలోని కల్వల గ్రామపంచాయతీలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం కేసముద్రం మండల కల్వల మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ బడి బాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శిరీష మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, డిజిటల్ విద్యాబోధన, స్కూల్ యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, అటల్ టింకరింగ్, ల్యాబ్ వంటి అత్యాధునికమైన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క ృష?, చంద్రమోహన్, నాగరాజు, నరసయ్య, లలిత, సురేందర్, రమ్య, నాయకులు గండి శ్రీనువాస్, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ కేబుల్ బ్రిడ్జిపై కారు దగ్ధం...

హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ కేబుల్ బ్రిడ్జిపై శుక్రవారం సాయంత్రం ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఈ ఘటన కారణంగా కేబుల్ బ్రిడ్జి మీదుగా రోడ్డు నెంబర్ 45 వైపు వెళ్లే మార్గంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కేబుల్ బ్రిడ్జిపై ప్రయాణిస్తున్న ఒక కారులో శుక్రవారం సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. డ్రైవర్ వెంటనే అప్రమత్తమై కారును నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే కారు చాలా వరకు కాలిపోయింది. ఈ ఘటన కారణంగా కేబుల్ బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు నెమ్మదించాయి. మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో వాహనాలను మళ్లించే ప్రయత్నం చేశారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బెంగళూరు తొక్కిసలాట ఘటన... కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు సన్మాన కార్యక్రమం సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ దుర్ఘటనలో 11 మంది మ ృతి చెందిన విషయం తెలిసిందే. నైజ హోరాటగారర వేదిక తరఫున ఏఎం వెంకటేశ్ అనే వ్యక్తి కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదు చేశారు. ప్రముఖ క్రికెటర్ అయిన కోహ్లీపై చర్యలు తీసుకోవాలని ఆయన తన ఫిర్యాదులో కోరారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు, ఇప్పటికే ఈ ఘటనపై నమోదైన ఎఫ్ఐఆర్‌తో కలిపి దీనిని కూడా విచారణకు పరిగణనలోకి తీసుకుంటామని వెంకటేశ్ కు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ తొక్కిసలాట ఘటనపై కరా?టక పోలీసులు ఇప్పటికే నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో, ఆర్సీబీ ఫ్రాంచైజీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ, కరా?టక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కేఎస్సీఏ) పాలక కమిటీలు అవసరమైన అనుమతులు లేకుండానే విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాయని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## చెవిరెడ్డిపై పులివర్తి నాని ఫైర్

చంద్రగిరి వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిపై టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భాస్కరరెడ్డి నియోజకవర్గ పరువు తీస్తున్నారని విమర్శించారు.చంద్రగిరి నియోజకవర్గంలో అభివ ృద్ధి చూసి తమపై అవినీతి ఆరోపణలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. తుడాను అడ్డం పెట్టుకొని బినామీ కంపెనీ కేవీఎస్ ద్వారా దోచుకోలేదా అని నిలదీశారు. ఎమ్మెల్యే అయిన తర్వాత చెవిరెడ్డికి వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. వైద్య శిబిరాలు, మొక్కలు పంపిణీ పేరుతో కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. రాజ్ కసిరెడ్డితో సంబంధం లేదని చెవిరెడ్డి చెప్పగలరా అని నిలదీశారు. మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి వాటాను కూడా త్వరలో సిట్ తేలుస్తుందని పులివర్తి నాని అన్నారు. ప్రభుత్వ అధికారులకు ఫోన్ చేసి చెవిరెడ్డి బెదిరిస్తున్నారని ఆరోపించారు. తాము ఏనాడూ కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదని పులివర్తి పేర్కొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన హెచ్డిఎఫ్సి లైఫ్ తెలంగాణ రీజినల్ ఆఫీసర్ మల్లూరి రాంబాబు.



కేసముద్రం, జూన్ 06(పల్లె వెలుగు ): కేసముద్రం మున్సిపాలిటీలోని కొత్తూరు గ్రామానికి చెందిన (ఎన్ఆర్ఐ)బండి చైతన్య-ప్రభాకర్ దంపతుల కుమార్తెలు కవల పిల్లలు శాన్వి, తాన్విలు నూతన వస్త్ర, ఫల, పుష్పాలంకరణ విబి కన్వెన్షనల్ ఫంక్షన్ హాల్ లోని వేడుకల్లో ముఖ్యఅతిథిగా హనుమకొండ కు చెందిన హెచ్డిఎఫ్సి లైఫ్ తెలంగాణ హెడ్ రీజినల్ ఆఫీసర్ మల్లూరి రాంబాబు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ హుస్సేన్ నాయక్, ఉపాధ్యాయులు సిహెచ్ ఐలయ్య, యుపిఎస్ నాయక్ పల్లి హెడ్మాస్టర్ ఏ యాకయ్య, వెంకటేశ్వర్లు, కామేశ్వర్, జలంధర్, ప్రభాకర్, కరుణాకర్, సుధాకర్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో రిగ్గింగ్ చేయడమెలా

పార్లమెంటులో (3 ఫిబ్రవరి 2025న) నా ఉపన్యాసంలోను, అనంతరం విలేఖర్ల సమావేశంలోను గత ఏడాది నవంబర్‌లో మహారాష్ట్ర విధానసభ ఎన్నికలను నిర్వహించిన తీరు తెన్నుల పట్ల ఆందోళన వ్యక్తం చేశాను. మన దేశంలో ఎన్నికలు ఎప్పుడు, ఎక్కడ జరిగినా వాటి సక్రమ, నిష్పాక్షిక నిర్వహణను ప్రతిసారీ కానప్పటికీ అనేకసార్లు శంకించాను. చిన్నతరహా మోసం గురించి నేను మాట్లాడడం లేదుబీ మన జాతీయ సంస్థలను కైవసం చేసుకోవడంతో సహా సంభవిస్తున్న భారీ వంచనపై నా వ్యాకులతను వ్యక్తం చేస్తున్నాను. ఏమిటా వంచన? ఎన్నికల ఫలితాలను కుతంత్రంతో అనుకూలంగా మార్చుకోవడమే ఆ మోసం. అవును, మన ఎన్నికలలో పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరుగుతోంది. అంతకు ముందు కొన్ని ఎన్నికల ఫలితాలు విడ్డూరంగా ఉన్నా 2024 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల ఫలితాలు అసాధారణంగా ఉన్నాయి. ఆ అనూహ్య ఫలితాలు నన్నూ, మరెందరినో దిగ్భ్రాంతి పరిచాయి. విజయంపై ఆశోపహతులయినవారు తెంపరితనంతో భారీ రిగ్గింగ్‌కు పాల్పడి సాధించిన ఫలితాలవి. ఆ వంచనను కప్పిపుచ్చేందుకు సకల ప్రయత్నాలు చేసినప్పటికీ దాచిన వాస్తవాలు అన్నీ ఎలాంటి అనధికారిక మూలాధారాల ఆలంబనతో పనిలేకుండా అధికారిక గణాంకాల నుంచే బహిర్గతమయ్యాయి. అంచెలంచెలుగా ఆ అక్రమానికి పాల్పడేందుకు అనుసరించిన వ్యూహాలు, పద్ధతులు, ప్రక్రియలూ వెల్లడయ్యాయి. ఆ ఎన్నికల అక్రమం ఎలా మొదలై, ఎలా పరిపూర్తి అయిందో విపులంగా చూద్దాం. ప్రథమ పర్వం%--% ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించే అధికారులను నియమించే ప్యానెల్‌ను మార్చివేయడం: ఎన్నికల కమిషనర్లను ప్రధానమంత్రి, హోం మంత్రి 2:1 మెజారిటీతో ఫలప్రదంగా ఎంపిక చేయడాన్ని 2023 ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం సుసాధ్యం చేసింది. ఆ నియమకాలపై నిర?యం తీసుకునే త్రిసభ్య ప్యానెల్‌లో మూడో సభ్యుడు అయిన ప్రతిపక్ష నాయకుడి సూచన ప్రతిసారీ మెజారిటీ ఓట్లతో తిరస్కృతమవుతుంది.ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే ప్యానెల్‌లో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర కేబినెట్ మంత్రికి స్థానం కల్పించిన నిర?యం న్యాయబద్ధమైనది కాదు. నైతిక సమంజసత్వం లోపించిన నిర?యమది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘంలో తటస్థ మధ్యవర్తిని తొలగించేందుకు ఉన్నత పదవులలో ఉన్నవారు సంబంధిత నియామకాల చట్టాన్ని మార్చేందుకు పనిగట్టుకుని ఎందుకు ప్రయత్నించారు? ద్వితీయ పర్వం%--% నకిలీ ఓటర్లతో ఓటర్ల జాబితాను విస్తరించడం: 2019 విధానసభ ఎన్నికలలో మహారాష్ట్రలో నమోదైన ఓటర్ల సంఖ్య (ఎన్నికల సంఘం డేటా ప్రకారం) 8.98 కోట్లు. ఐదు సంవత్సరాల అనంతరం 2024 లోక్‌సభ ఎన్నికలకు ఆ ఓటర్ల సంఖ్య 9.29 కోట్లకు పెరిగింది. అయితే కేవలం ఐదు నెలల తరువాత నవంబర్ 2024 విధానసభ ఎన్నికల నాటికి ఆ ఓటర్ల సంఖ్య 9.70 కోట్లకు పెరిగింది. ఐదు సంవత్సరాల పాటు అతి నెమ్మదిగా 31 లక్షలు పెరిగిన ఆ ఓటర్ల సంఖ్య కేవలం ఐదు నెలల్లో, అవును ఐదు నెలల్లోనే 41 లక్షలకు ఉరుకులు పరుగులు తీసింది! ఇదొక ఆశ్చర్యకరమైన పెరుగుదల. ఇదెంత అపురూపమైన విషయమంటే నమోదైన మొత్తం ఓటర్లు 9.70 కోట్ల మంది కాగా ప్రభుత్వ సొంత అంచనాల ప్రకారమే మహారాష్ట్రలోని మొత్తం వయోజనులు 9.54 కోట్ల మంది మాత్రమే! తృతీయ పర్వం%--% జాబితాలో పెరిగిన ఓటర్ల సంఖ్య కంటే పోలింగ్‌లో పాల్గొన్న ఓటర్ల సంఖ్య ఎక్కువ కావడం: ఓటుహక్కు వినియోగించుకున్నవారికి, పరిశీలకులకు నవంబర్ 2024 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల పోలింగ్ యథాప్రకారం మామూలుగానే కన్పించింది. ఎన్నికలు జరిగిన ప్రతిచోటా ఎప్పుడూ సంభవించినట్టుగానే ఆ దినం మహారాష్ట్రలో ఎల్లెడలా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఓటు వేసి ఇళ్లకు వెళ్లిపోయారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ కేంద్రాలలోకి ప్రవేశించిన వారిని ఓటు వేసేంతవరకు అక్కడే ఉండిపోవడానికి అనుమతించారు.అయితే, ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద కొండవీడు చాంతాడులా బారులు తీరినట్లు గానీ, పెద్ద సంఖ్యలో గుమిగూడినట్లుగానీ పత్రికలు, ప్రసార సాధనాలు వెల్లడించనేలేదు. అయితే ఎన్నికల సంఘం భోగట్టా ప్రకారం ఓటు వేసేందుకు ఓటర్లు కిలోమీటర్ల పొడవునా బారులు తీరారు.





సాయంత్రం 5 గంటల సమయానికి 58.22 శాతం మంది తమ ప్రజాస్వామ్య హక్కు వినియోగించు కున్నారు. పోలింగ్ వ్యవధి ముగిసిపోయినప్పటికీ ఓటు వేసేందుకు మరింత మంది పోలింగ్ కేంద్రాలకు వస్తూనే ఉన్నారు. మొత్తం ఓటర్లలో 66.05 శాతం మంది ఓటు వేశారని ఎన్నికల సంఘం ఆ మరుసటి ఉదయం వెల్లడించింది. పోలింగ్ వేళలు ముగిసిన తరువాత కూడా 7.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపింది. 7.83 శాతం పెరుగుదల 76 లక్షల ఓటర్లకు సమానం. మహారాష్ట్ర విధాన సభ ఎన్నికలలో అంతకు మునుపు ఎన్నడూ లేని విధంగా నవంబర్ 2024లో చాలా మంది నమోదిత ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ గడువు ముగిసే సమయానికి, ఆ తరువాత ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్ల సంఖ్య మధ్య తేడా 2009లో %--%0.50 శాతంబీ 2014లో 1.08 శాతంబీ 2019లో 0.54 శాతం కాగా 2024లో ఈ తేడా 7.83 శాతంగా ఉన్నది. చతుర్ధ పర్వం%--% బోగస్ ఓటింగ్‌తో బీజేపికి సంఖ్యాధిక్యత: ఇంకా అనేక అవకతవకలు ఉన్నాయి. మహారాష్ట్రలో లక్ష పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అయితే కేవలం 85 నియోజకవర్గాలలోని 12,000 పోలింగ్ బూత్‌లలో మాత్రమే అదనంగా పోలింగ్ జరిగింది. గత లోక్‌సభ ఎన్నికలలో ఈ 85 నియోజకవర్గాలలోనే భారతీయ జనతా పార్టీ పరిస్థితి సజావుగా లేదు. ఈ మేరకు ఈ 12 వేల పోలింగ్ బూత్‌లలో ప్రతి బూత్‌లోను సాయంత్రం 5 గంటల తరువాత సగటున 600మందికి పైగా ఓటర్లు ఓటు వేశారు. ప్రతి ఓటరు ఓటు వేసేందుకు 1 నిమిషం సమయం అవసరమవుతుందనుకుంటే పోలింగ్ విధిగా పది గంటల పాటు కొనసాగవలసి ఉంటుంది. ఇలా ఎప్పుడూ జరగలేదు గనక ఈ పరిస్థితి ఒక ప్రశ్నకు తావిస్తున్నది. అదనపు ఓట్లు వేయడం ఎలా జరిగింది? ఈ 85 సీట్లలో అత్యధిక స్థానాలను ఎన్డీఏ కూటమి గెలుచుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. పోలింగ్‌లో పాల్గొన్న ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఎన్నికల సంఘం పేర్కొంది. యువజనులు ఎక్కువగా ఓటు హక్కు వినియోగించుకున్నందునే పోలింగ్ శాతం పెరిగిందని, ఇదొక సానుకూల పరిణామమని వ్యాఖ్యానించింది. కావచ్చు. అయితే ఈ సానుకూల పరిణామం కేవలం 12,000 పోలింగ్ కేంద్రాలకే పరిమితమయింది. మిగతా 88,000 కేంద్రాలలో ఇది సంభవించలేదు. ఈ సానుకూల పరిణామానికి ఒక నిదర్శనాధ్యయనం (కేస్ స్టడీ) కమ్థీ నియోజకవర్గాన్ని తీసుకుందాం. 2024 లోక్‌సభ ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు 1.36 లక్షల ఓట్లు రాగా బీజేపీకి 1.19 లక్షల ఓట్లు లభించాయి. 2024 విధానసభ ఎన్నికలలో కాంగ్రెస్‌కు 1.34 లక్షల ఓట్లు లభించాయి. లోక్‌సభ ఎన్నికలలో ఎన్ని ఓట్లువచ్చాయో విధానసభ ఎన్నికలలో ఇంచుమించు అదే సంఖ్యలో ఓట్లు లభించాయి. బీజేపీ సాధించిన ఓట్ల సంఖ్య 1.75 లక్షలు. లోక్‌సభ ఎన్నికలలో కంటే 56,000 ఓట్లు అధికంగా వచ్చాయి. లోక్‌సభ, విధానసభ ఎన్నికల మధ్య కాలంలో ఈ నియోజక వర్గంలో 35,000 మంది కొత్త ఓటర్లు అదనంగా నమోదయ్యారు. లోక్‌సభ ఎన్నికలలో ఓటువేయనివారు, 35 వేల మంది కొత్త ఓటర్లు అందరూ బీజేపీ పట్ల ఆకర్షితులయ్యారు. ప్రథమ పర్వం నుంచి చతుర్ధ పర్వం దాకా చేపట్టిన చర్యల ఫలితంగా 2024 విధానసభ ఎన్నికలలో తాను పోటీ చేసిన 149 సీట్లలో 132ను బీజేపీ గెలుచుకున్నది విజయశాతం 89. విధానసభ ఎన్నికలకు ఐదు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ సాధించిన విజయశాతం 32 మాత్రమే. పంచమ పర్వం%--% సాక్ష్యాధారాలు రద్దు చేయడం! మహారాష్ట్ర విధానసభ ఎన్నికలలో అక్రమాలు జరిగినట్టు ప్రతిపక్షాలు ఘోషించాయి. న్యాయం చేయాలని కోరాయి. ఎన్నికల సంఘం మౌనం వహించింది. ఫిర్యాదు చేసిన విపక్షాల పట్ల దురుసుగా కూడా వ్యవహరించింది. 2024 లోక్‌సభ, విధానసభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను ఓటర్ల ఫోటోలతో సహా అందుబాటులో ఉంచాలని అభ్యర్థించాయి. ఎన్నికల సంఘం ఈ విజ్ఞప్తులను వెన్వెంటనే త్రోసిపుచ్చింది. ఇంతకంటే ఘోరమైన విషయం మరొకటి ఉన్నది. విధానసభ ఎన్నికలు ముగిసిన నెల రోజుల అనంతరం ఒక పోలింగ్ కేంద్రంలో ఓటింగ్‌కు సంబంధించిన వీడియోలను, సీసీటీవీ ఫుటేజీని ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని సంప్రదించిన తరువాత 1961 నాటి ఎన్నికల నిర్వహణ నియమావళిలోని సెక్షన్ 93(2) (ఎ)ను సవరించింది. ఈ సవరణతో సీసీటీవీ ఫుటేజీ, ఎలక్ట్రానిక్ రికార్డుల అందుబాటును పరిమితం చేసింది. ఇటీవల ఐడెంటికల్ / డూప్లికేట్ %జూ×జ% నంబర్లు బయటపడడంతో బోగస్ ఓటర్ల విషయమై ఆందోళన మరింత తీవ్రమయింది. ఇది, ఒక బృహత్ సమస్య సూచనప్రాయంగా వెల్లడి కావడమే. మహారాష్ట్ర విధానసభ ఎన్నికలలో రిగ్గింగ్‌కు అనుసరించిన వ్యూహాలు, పద్ధతులు, ప్రక్రియలు చాలా సంవత్సరాలుగా అమలవుతున్నాయనే అనుమానాలు పలువురిలో ఉన్నాయి. రికార్డులను పరీక్షిస్తే రిగ్గింగ్ కార్యప్రణాళిక, దానిని అమలుపరచడంలో భాగస్వాములు అయిన వారి వివరాలు తప్పక బహిర్గతమవుతాయి. అయితే ఆ రికార్డులను పరిశీలించేందుకు ప్రయత్నించిన ప్రతిపక్షాలు, చైతన్యశీలురు అయిన పౌరులను అడుగడుగునా అడ్డుకోవడం జరుగుతోంది. మహారాష్ట్ర విధానసభ ఎన్నికలలో రిగ్గింగ్ అంత భారీగా ఎందుకు జరిగిందన్నది ఊహించడం పెద్ద కష్టమేమీ కాదు. పాలక, ప్రతిపక్ష కూటముల మధ్య పోటీ తీవ్రంగా ఉన్నది. విజయం అసాధ్యమేమోనని భయపడిన వారు ఎక్కడలేని తెంపరితనంతో అక్రమాలకు పాల్పడ్డారు. అయితే ఎన్నికలలో రిగ్గింగ్ క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ (పోటీని తారుమారు చేయడం) లాంటిదే. ఇటువంటి అక్రమాలకు పాల్పడినవారు ప్రజాస్వామిక సంస్థలకు ఎనలేని నష్టం చేస్తున్నారు. చక్కదిద్దలేని క్లిష్ట పరిస్థితులను కల్పిస్తున్నారు. ఎన్నికల ఫలితాలలో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారు. ఇలా అయితే మన ప్రజాస్వామ్యం ఏమైపోను? రిగ్గింగ్‌తో ఎన్నికలలో గెలవడం ఏ ప్రజాస్వామ్య వ్యవస్థనూ దృఢతరం చేయదు

# కృషి తో నాస్తి దుర్భాక్షం



**గుత్తి జూన్ 6 పల్లె వెలుగు దినపత్రిక ప్రతినిధి** ఇది ముమ్మాటికీ నిజం బీహార్ లో ఆయమ్మ కొడుకు ఐ ఏ యస్, కావడం ఒక మంచి ఉదాహరణ ఇలా చెప్పుకొంటుపోతే ఎన్నో.... జే ఈ ఈ అడ్వాన్స్ 2025 పరీక్షల యందు సత్తా చాటిన జిల్లా పరిషత్ విద్యార్థి. గుత్తి పట్టణంలోని కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీ గుత్తి రఘురాం గారి కుమారుడు వెంకట రాజా నందకిషోర్ జె ఈ ఈ అడ్వాన్స్ 2025 పరీక్ష నందు ఈరోజు ప్రకటించిన ఫలితముల యందు 954 వ ర్యాంకు సాధించి గుత్తి పట్టణానికి వన్నె తెచ్చారు .ఈ విద్యార్థి రెండు సార్లు జాతీయ స్థాయికి ఎంపికైన ఫుట్బాల్ క్రీడాకారుడు. జమ్ము కాశ్మీర్ లోని శ్రీనగర్ నందు జాతీయ స్థాయి అండర్-19 ఫుట్బాల్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ కు నాయకత్వం వహించాడు. ఫుట్బాల్ గేమ్ అంటే మక్కువ ఉన్న ఇతను ఆర్ డి టి సంస్థ నిర్వహిస్తున్న ఫుట్బాల్ అకాడమీ కి ఎంపికై హై స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం చేశాడు . ఈ విద్యార్థి గేమ్స్ లో జాతీయ స్థాయి వరకు వెళ్లి క్రీడలతో పాటు చదువులోనూ రాణిచాడు.

# వడ్డీ రహిత రుణం





ఇది వినడానికి చాలా ఆశ్చర్యం గాను, నమ్మకం గా లేదు కాదు? కానీ ఇది నిజం.... ఖిద్మత్ సొసైటీ అనంతపురం నుంచి ఇప్పటి వరకు %=০%.8 కోట్ల రూపాయలకు పైగా వడ్డీ రహిత రుణాలు అందజేయడం అల్హందులిల్లాహ్ అనంతపురం ఖిద్మత్ సొసైటీ నుంచి వ్యాపారస్తులకు 7,40,000/ వడ్డీ రహిత ఎళీళీణాలు అందజేయడం జరిగింది.

**13 మందికి, ?7,40,000 పంపిణీ చేయడం జరిగింది.** ఒక్క మే నెలలోనే ? 58,00,000/- లు రూపాయల వడ్డీ రహిత రుణాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఖిద్మత్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు జనాబ్ ముహమ్మద్ రఫీ గారు మరియు బీఎంసీ ప్రెసిడెంట్ జనాబ్ హాజీపీర గారు మరియు బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులు జనాబ్ హుసేన్ గారు హాజరు అయ్యారు అల్లాహ్ వ్యాపారాన్ని ధర్మ సమ్మతం చేసాడు వడ్డీ ని నిషేధించాడు కుల మతాలకు అతీతంగా అందరి వ్యాపారస్తులకు వడ్డీ రహిత రుణాలు అందజేయడం జరుగుతుంది ఆసక్తి గలవారు ఇందులో అకౌంట్ ఓపెన్ చేసి సభ్యులు కాగలరు8309295739,8331847823

# అమ్మకాల మోత మోగిస్తున్న మారుతి సుజుకి మోడల్ ఇదే!

భారతదేశపు అగ్రగామి కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ తమ ప్రముఖ మిడ్-సైజ్ ఎస్‌యూవీ గ్రాండ్ విటారా అమ్మకాల్లో ఒక కీలక మైలురాయిని అధిగమించినట్లు ప్రకటించింది. ఈ మోడల్ మార్కెట్లోకి ప్రవేశించిన కేవలం 32 నెలల వ్యవధిలోనే ఏకంగా 3 లక్షల యూనిట్లకు పైగా అమ్ముడై, ఈ విభాగంలో ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది. భారతీయ ఎస్‌యూవీ కొనుగోలుదారుల నుంచి గ్రాండ్ విటారాకు లభిస్తున్న విశేష ఆదరణకు ఇది నిదర్శనంగా నిలుస్తోంది. సగటున చూస్తే, గ్రాండ్ విటారా విడుదలైన నాటి నుంచి ప్రతిరోజూ 300 యూనిట్లకు పైగా అమ్ముడయ్యాయి. ఇది మామూలు విషయం కాదు. తీవ్రమైన పోటీ నెలకొన్న మిడ్-సైజ్ ఎస్‌యూవీ మార్కెట్లో హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్, టాటా కర్వ్ ఐసీఈ వంటి ఇప్పటికే పేరుపొందిన మోడళ్లతో గ్రాండ్ విటారా పోటీపడుతోంది. ఈ విభాగంలో మారుతి సుజుకి తన ఉనికిని మరింత బలోపేతం చేసుకోవడంలో గ్రాండ్ విటారా కీలక పాత్ర పోషించింది. ఈ ఘనతపై మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ మరియు సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ, “మారుతి సుజుకిపై నమ్మకం ఉంచిన మా 3 లక్షల మంది గ్రాండ్ విటారా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు. మిడ్-ఎస్‌యూవీ మార్కెట్లో మారుతి సుజుకి స్థానాన్ని పటిష్టం చేయడంలో గ్రాండ్ విటారా ఒక ఉత్ప్రేరకంగా పనిచేసింది. ఇంత తక్కువ సమయంలో ఈ అదుతేమైన మైలురాయిని చేరుకోవడం పరిశ్రమకు ఒక కొత్త ప్రమాణం. నేటి పట్టణ, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్న, ఆధునిక భావాలు గల వ్యక్తుల కోసం రూపొందించబడిన గ్రాండ్ విటారా, ఆకర్షణీయమైన డిజైన్, ఆధునిక సాంకేతికత, మరియు సమగ్రమైన భద్రతా ఫీచర్లను సమర్థవంతంగా మిళితం చేస్తుంది. ఇది ఒక టెక్ ఎస్‌యూవీగా దాని స్థానాన్ని నొక్కి చెబుతుంది” అని తెలిపారు. సాంకేతికత మరియు పనితీరుపై బలమైన దృష్టి సారించిన గ్రాండ్ విటారా, విస్తృత శ్రేణి కస్టమర్లకు మంచి విలువను అందిస్తోంది. ఇది హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్ ఎంపికతో పాటు, సుజుకి యొక్క ఆల్‌గ్రిప్ సెలెక్ట్ 4%ఞ%4 టెక్నాలజీని 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో అందిస్తోంది. దీంతో, హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్ మరియు ఆఫ్-రోడ్ సామర్థ్యం రెండింటినీ అందించే అతికొద్ది మోడళ్లలో ఒకటిగా గ్రాండ్ విటారా నిలుస్తోంది. ప్రస్తుతం, మారుతి సుజుకి బ్రెజ్జా మరియు గ్రాండ్ విటారా వంటి ఉత్పత్తులతో సరసమైన ధరల ఎస్‌యూవీ విభాగంలో అతిపెద్ద వాటాను కలిగి ఉంది. తమ తొలి పూర్తి ఎలక్ట్రిక్ కారు అయిన ఇ-విటారాను త్వరలో విడుదల చేయడం ద్వారా మిడ్-సైజ్ ఎస్‌యూవీ మార్కెట్లో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని కంపెనీ యోచిస్తోంది.

# బ్యూరోక్రసీ నిర్వీర్యం వెనుక అసలు కారణాలివే: జేపీ విశ్లేషణ

**గతంలో గుమాస్తాగా చేరిన వ్యక్తి కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సందరాలేున్నాయన్న జేపీ**

**ప్రస్తుతం ప్రతిభతో సంబంధం లేకుండా టైమ్ బౌండ్ ప్రమోషన్లు ఇస్తున్నారని విమర్శ**

**అధికారులకు డొమైన్ నైపుణ్యం అవసరం లేకపోవడం వ్యవస్థకు చేటు అని వ్యాఖ్య**

**కీలక పదవుల్లో బయటి నిపుణులకు అవకాశం ఇవ్వకపోవడం సరికాదన్న జేపీ**

**పనితీరు ఆధారంగా ప్రోత్సాహకాలు, లేటరల్ ఎంట్రీ వంటివి అవసరమని సూచన**

**ప్రజలకు సేవ చేయడమే బ్యూరోక్రసీ లక్ష్యం కావాలని ఉదాౌటన**

ప్రభుత్వ యంత్రాంగంలో ఒకప్పుడు సాధారణ గుమాస్తాగా చేరిన వ్యక్తి కూడా తన ప్రతిభ, పనితీరుతో అత్యున్నత స్థాయికి, చివరకు కలెక్టర్‌గా కూడా పదోన్నతి పొందే అవకాశం ఉండేదని, కానీ నేటి పరిస్థితుల్లో అది ఊహించడం కూడా కష్టమని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత బ్యూరోక్రసీలో నెలకొన్న లోపాలు, వాటిని సరిదిద్దాల్సిన ఆవశ్యకతపై ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

గతంలో ప్రభుత్వ వ్యవస్థలో ప్రతిభావంతులకు సముచిత స్థానం లభించేదని డా. జయప్రకాశ్ నారాయణ్ గుర్తుచేశారు. తాను ఐఏఎస్‌లో చేరిన సమయంలో (1980 ప్రాంతంలో) ఒక గుమాస్తాగా ప్రభుత్వ సర్వీసులోకి ప్రవేశించిన వ్యక్తి, కేవలం తన సమర్థత ఆధారంగా కలెక్టర్‌గా పదవీ విరమణ చేశారని ఆయన ఉదహరించారు. “ఒక క్లర్క్ కలెక్టర్ కావడం అనేది ఆనాటి వ్యవస్థ ప్రతిభకు ఇచ్చిన విలువకు నిదర్శనం. కానీ, నేటి భారతదేశంలో ఒక క్లర్క్ ఐఏఎస్ అధికారిగా కలెక్టర్ అవ్వడం అసాధ్యం” అని ఆయన అన్నారు. కాలక్రమేణా ‘సోషలిస్ట్ జపం’ పేరుతో గుర్రానికి, గాడిదకు తేడా లేకుండా అందరికీ టైమ్ బౌండ్ ప్రమోషన్లు ఇచ్చే దుస్థితికి వ్యవస్థ దిగజారిందని ఆయన విమర్శించారు. పని చేసినా, చేయకపోయినా, లంచం తీసుకున్నా, తీసుకోకపోయినా ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు ఖాయమనే పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**బ్యూరోక్రసీ నిర్వీర్యానికి కారణాలు:** ఐఏఎస్ వంటి సర్వీసులకు ఎంపికయ్యేవారు లక్షల మందిలో పోటీపడి అత్యంత ప్రతిభావంతులుగా వస్తున్నప్పటికీ, పది పదిహేనేళ్లలో వారు కూడా నిర్వీర్యం కావడానికి ప్రధానంగా మూడు కారణాలున్నాయని డా. జయప్రకాశ్ నారాయణ్ విశ్లేషించారు. డొమైన్ నైపుణ్యం అవసరం లేకపోవడం: ఈ రోజు విద్య, రేపు రక్షణ, ఎల్లుండి ఆర్థికం, ఆ తర్వాత టెక్నాలజీ.. ఇలా ఏ శాఖలోనైనా పనిచేయవచ్చనే వింత పోకడ మన ఉపఖండంలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదని ఆయన అన్నారు. ఏ ఒక్క మనిషి అన్ని రంగాల్లో నిషా?తుడు కాలేడని స్పష్టం చేశారు.

కీలక పదవులపై గుత్తాధిపత్యం: అన్ని కీలక పదవులను బ్యూరోక్రాట్లకే కేటాయించడం, బయట ఎంతటి నిపుణులున్నా వారి సేవలను వినియోగించుకోకపోవడం రెండో ప్రధాన లోపమని ఆయన పేర్కొన్నారు.

పనితీరుతో సంబంధంలేని ప్రమోషన్లు: పని చేసినా, చేయకపోయినా ఆటోమేటిక్‌గా ప్రమోషన్లు రావడం, ప్రతి ఒక్కరూ చీఫ్ సెక్రటరీ స్థాయికి చేరుకోవడం వంటివి జరుగుతున్నాయని, దీనివల్ల పదవుల సంఖ్య పెరిగిపోతోందని అన్నారు. “ఒకప్పుడు రాష్ట్రమంతటికీ ఒక ఐజీ ఉంటే, ఇప్పుడు పెద్ద సంఖ్యలో ఐజీలు ఉంటున్నారు. అందరూ చీఫ్ సెక్రటరీలు కాలేరు కాబట్టి, పదుల సంఖ్యలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, స్పెషల్ డీజీపీలు ఉంటున్నారు” అని ఆయన వివరించారు. ఇదే తరహా పనితీరు ఒక ప్రైవేటు కంపెనీలో ఉంటే అది మూడేళ్లలో మూతపడి ఉండేదని డా. జయప్రకాశ్ నారాయణ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ప్రజల సొమ్ముతో జీతాలిస్తోంది కాబట్టి, పని జరిగినా జరగకపోయినా పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఆర్మ్డ్ ఫోర్సెస్‌లో ఒక స్థాయి తర్వాత ప్రతిభ చూపకపోతే ఇంటికి పంపిస్తారని, కానీ ప్రభుత్వంలో అలా జరగడం లేదని, అందరినీ కొనసాగిస్తున్నారని తెలిపారు. వ్యవస్థలో మార్పు రావాలంటే ప్రతిభావంతులను గుర్తించి, వారికి ఉన్నత అవకాశాలు కల్పించాలని, మిగిలిన వారిని అవసరమైతే ఇంటికి పంపించాలని డా. జయప్రకాశ్ నారాయణ్ సూచించారు. బయట ఉన్న నిపుణుల సేవలను ఉపయోగించుకోవడానికి, కొంత పోటీతత్వం తీసుకురావడానికి ఉద్దేశించిన ‘లేటరల్ ఎంట్రీ’ వంటి ప్రతిపాదనలకు కూడా తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. “మన బ్యూరోక్రసీ అదుతేంగా పనిచేస్తుంటే, ప్రజలకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సేవలు అందుతుంటే ఇలాంటి ప్రయోగాలు ఎందుకని అడగవచ్చు. కానీ, ఆ పరిస్థితి ఉందా?” అని ఆయన ప్రశ్నించారు.

# తిరుమలలో విపరీతమైన రద్దీ... అదనపు కౌంటర్ల ఏర్పాటు



తిరుమల శ్రీవారిని దర్శించు కునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు చేపట్టారు. తిరుపతిలోని అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో శ్రీవారి భక్తులకు ఉచితంగా అందజేసే ఎస్ఎస్‌డీ (స్లాటెడ్ సర్వ దర్శన్) టోకెన్ల జారీ కోసం అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఉన్న 10 కౌంటర్లకు అదనంగా మరో నాలుగు కౌంటర్లను టీటీడీ అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో మొత్తం ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీ కౌంటర్ల సంఖ్య 14కు చేరింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర?యం తీసుకున్నారు. పెరిగిన కౌంటర్ల ద్వారా టోకెన్ల జారీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ 14 కౌంటర్లలో, ఐదు కౌంటర్లను ప్రత్యేకంగా శ్రీవారిమెట్టు కాలినడక మార్గంలో తిరుమలకు చేరుకునే భక్తుల కోసం కేటాయించారు. ఈ భక్తులకు దివ్యదర్శనం టోకెన్లను శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి అందించడం ప్రారంభించారు. మిగిలిన తొమ్మిది కౌంటర్లలో సర్వదర్శనం టోకెన్లను భక్తులకు అందజేస్తున్నారు. ఎస్ఎస్‌డీ టోకెన్ల కోసం భక్తులు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచే క్యూలైన్లలో బారులు తీరారు. వాతావరణం అనుకూలించకపోయినా, వర్షంలో తడుస్తూనే టోకెన్ల కోసం కౌంటర్ల వద్ద భక్తులు ఓపికగా వేచి ఉండటం కనిపించింది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో, క్యూలైన్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా టీటీడీ విజిలెన్స్ అధికారులు మరియు పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com